# నిజం చెప్పుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 13-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:172 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## దేశంలో నేపాల్ తరహా పరిస్థితులు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఉదిత్ రాజ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా పెద్ద దుమారాన్ని రేపాయి. పొరుగు దేశాలైన నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్‌లలో నెలకొన్న రాజకీయ అస్థిరతను ప్రస్తావిస్తూ ఆయన భారత్‌లోని పరిస్థితులతో పోల్చడంపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్రంగా స్పందించింది. ఉదిత్ రాజ్ వ్యాఖ్యలు ప్రమాదకరంగా, దేశ వ్యతిరేకంగా ఉన్నాయని, దేశంలో అశాంతిని రెచ్చగొట్టేలా ఉన్నాయని మండిపడింది.






### ప్రధాని పర్యటన వేళ మణిపూర్‌లో
# బీజేపీకి భారీ షాక్

- 43 మంది నేతల రాజీనామా
- ఉఖ్రుల్ జిల్లా ఫుంగ్యార్ నియోజకవర్గంలో బీజేపీకి ఎదురుదెబ్బ
- అధిష్ఠానంపై అసంతృప్తి.. మూకుమ్మడి రాజీనామాలు
- స్థానిక నాయకత్వాన్ని గౌరవించడం లేదంటూ నేతల తీవ్ర ఆరోపణ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్12,(నిజం చెప్పుతాం)**
జాతి హింసతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనకు సిద్ధమవుతున్న తరుణంలో రాష్ట్ర భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. పార్టీ అధిష్ఠానం తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ 43 మంది స్థానిక నాయకులు, కార్యకర్తలు గురువారం మూకుమ్మడిగా తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ ఘటన ఉఖ్రుల్ జిల్లాలోని ఫుంగ్యార్ నియోజకవర్గంలో జరిగింది. పార్టీలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై తీవ్ర ఆందోళన చెందుతున్నామని రాజీనామా చేసిన నేతలు ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్గత సంప్రదింపులు, కలుపుగోలుతనం లోపించాయని, క్షేత్రస్థాయి నాయకత్వాన్ని ఏమాత్రం గౌరవించడం లేదని వారు ఆరోపించారు.

### అధిక వర్షాల దృష్ట్యా అధికారులు
# అప్రమత్తంగా ఉండాలి

- పాత లేదా శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న ప్రజలను గుర్తించి ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమన్వయంతో పనిచేయాలి
- లోతట్టు ప్రాంతాలైన కాజ్‌వేలు, వాగులపై కల్వర్టుల వద్ద నీటి ప్రవాహాలను పర్యవేక్షించాలి
- చెరువులు, నీటి వనరులలో గండి పడే ప్రమాదం ఉన్నందున నివారణ చర్యలు తీసుకోవాలి
- రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**హైదరాబాద్,సెప్టెంబర్12,(నిజం చెప్పుతాం)**
హైదరాబాద్ నగరం, రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాత లేదా శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న ప్రజలను గుర్తించి ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. హైడ్రా, జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, ట్రాఫిక్, పోలీసు విభాగాల సిబ్బంది ప్రజా భద్రతను నిర్ధారించడానికి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమన్వయంతో పనిచేయాలనిఆయన సూచించారు. లోతట్టు ప్రాంతాలైన కాజ్‌వేలు, వాగులపై కల్వర్టుల వద్ద నీటి ప్రవాహాలను పర్యవేక్షించాలని రేవంత్ రెడ్డి అధికారులను హెచ్చరించారు. భారీ వర్షాల కారణంగా చెరువులు, నీటి వనరులలో గండి పడే ప్రమాదం ఉన్నందున నివారణ చర్యలు తీసుకోవాలని ఆయన నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణలోని నిర్మల్, నిజామాబాద్, నల్గొండ, మేడ్చల్-మల్కాజిగిరి, సూర్యాపేట, హైదరాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్, మహబూబ్‌నగర్ జిల్లాల వరంగల్‌తో పాటు తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ శుక్రవారం తెలిపింది.



### బంగాళాఖాతంలో
# అల్పపీడనం

- బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం
- ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరంలో కేంద్రీకృతం
- రాష్ట్రంలో మూడు రోజుల పాటు వర్షాలు

**అమరావతి,సెప్టెంబర్12,(నిజం చెప్పుతాం)**
ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) కీలక హెచ్చరిక జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాలపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందని స్పష్టం చేసింది.



### మంచిర్యాల జిల్లా జన్నారంలో
# పులి సంచారం

**సెప్టెంబర్12,(నిజం చెప్పుతాం)**
మంచిర్యాల జిల్లాలో పులి సంచారం స్థానికులలో కలకలం రేపింది. జిల్లాలోని జన్నారం మండలంలో శుక్రవారం ఉదయం రహదారిపై పులి కనిపించింది. దీంతో వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సింగరాయపేట- దొంగపెల్లి రహదారి పక్కన ఉన్న కల్వర్టుపై కూర్చొని గాండ్రిస్తూ కనిపించింది. దీంతో వాహనదారులు కాసేపు అక్కడే ఆగిపోయారు. పులిని తమ ఫోన్లలో బంధించారు.

## ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం

- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- హాజరైన ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు, ప్రముఖులు
- ఇటీవలి ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై గెలుపు



**న్యూఢిల్లీ,సెప్టెంబర్12,(నిజం చెప్పుతాం)**
భారతదేశ 15వ ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అత్యంత వైభవంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయన చేత పదవీ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా సహా పలువురు మంత్రులు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు హాజరయ్యారు.




## భారత్-పాక్ మ్యాచ్‌పై వివాదం

- ఆసియా కప్‌లో భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌పై రాజుకున్న వివాదం
- పాకిస్థాన్ పేరు ప్రస్తావించకుండా సోషల్ మీడియాలో పంజాబ్ కింగ్స్ పోస్ట్
- భారీ స్పందనతో... కామెంట్స్ సెక్షన్‌ను నిలిపివేసిన ఫ్రాంచైజీ

**సెప్టెంబర్12,(నిజం చెప్పుతాం)**
ఆసియా కప్ 2025లో భాగంగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య జరగనున్న మ్యాచ్‌పై తీవ్ర వివాదం చెలరేగింది. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్న దేశంతో క్రికెట్ ఆడవద్దంటూ పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తుండగా, ఐపీఎల్ ఫ్రాంచైజీ పంజాబ్ కింగ్స్ తనదైన శైలిలో నిరసన తెలిపి ఈ చర్చను మరింతగా వేడెక్కించింది.ఎల్లుండి జరగనున్న ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌కు సంబంధించి పంజాబ్ కింగ్స్ సోషల్ మీడియాలో ఒక ఆసక్తికర పోస్ట్ పెట్టింది. భారత తదుపరి మ్యాచ్ అంటూ షేర్ చేసిన గ్రాఫిక్‌లో ప్రత్యర్థి జట్టు అయిన పాకిస్థాన్ పేరును ఎక్కడా ప్రస్తావించకుండా ఖాళీగా వదిలేసింది.



### నేపాల్ లో భారతీయుల
# బస్సుపై దాడి

- ప్రయాణికులను దోచుకున్న దుండగులు
- పశుపతినాథ్ ఆలయం నుంచి తిరిగి వస్తుండగా ఘటన

**సెప్టెంబర్12,(నిజం చెప్పుతాం)**
నేపాల్ లోని పశుపతినాథ్ ఆలయ దర్శనానికి వెళ్లిన భారతీయులపై దాడి జరిగింది. వారు ప్రయాణిస్తున్న బస్సుపై దుండగులు దాడి చేశారు. బస్సులోని ప్రయాణికులను బెదిరించి నగదు, నగలు, సెల్ ఫోన్లు సహా విలువైన వస్తువులను ఎత్తుకెళ్లారు.

### నడుస్తున్నది
# సర్కారా? సర్కసా?..


- యాకుత్‌పురా మ్యాన్‌హోల్ ఘటనపై కేటీఆర్ ఆగ్రహం
- ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం వల్లే ప్రమాదాలు అని ఆరోపణ
- జీహెచ్ఎంసీ, హైడ్రా, జలమండలి ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటున్నాయని వెల్లడి
- ప్రమాదం జరిగిన తర్వాత తప్పును సరిదిద్దుకోవాల్సిన ప్రభుత్వ శాఖలు, ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడం దారుణం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**హైదరాబాద్,సెప్టెంబర్12,(నిజం చెప్పుతాం)**
కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హైదరాబాద్‌లోని యాకుత్‌పురాలో తెరిచి ఉంచిన మ్యాన్‌హోల్‌లో చిన్నారి పడిపోయిన ఘటనను ప్రస్తావిస్తూ, ఇది ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? లేక సర్కస్ నడుపుతున్నారా? అని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. యాకుత్‌పురాలో జరిగిన ఘటనలో అదృష్టవశాత్తూ పాప ప్రాణాలతో బయటపడిందని, లేదంటే ఆ కుటుంబానికి తీరని శోకం మిగిలేదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన తర్వాత తప్పును సరిదిద్దుకోవాల్సిన ప్రభుత్వ శాఖలు, ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడం దారుణమని అన్నారు. జీహెచ్ఎంసీ వారు ఇది హైడ్రా తప్పంటే, వారు అది జలమండలి పొరపాటని చేతులు దులుపుకున్నారని తెలిపారు. అసలు తమకు సంబంధమే లేదని జలమండలి ప్రకటించిందని ఆయన పేర్కొన్నారు.

### మహిళా వ్యాపారులకు
# చేయూత..

**వ్యాపారాలకు రూ.2 లక్షల వరకు ప్రభుత్వ సాయం**



**అమరావతి,సెప్టెంబర్12,(నిజం చెప్పుతాం)**
ఏపీలో మహిళలను ఆర్థికంగా శక్తిమంతులుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి కుటుంబంలో ఒక మహిళా పారిశ్రామికవేత్త ఉండాలన్న ఆశయంతో వచ్చే మహిళా దినోత్సవం నాటికి రాష్ట్రవ్యాప్తంగా లక్ష మందిని వ్యాపారవేత్తలుగా తయారుచేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు నిర్దేశించారు.

### శ్రీవారి బ్రహ్మోత్సవాలపై
# టీటీడీ ఈవో సమీక్ష

- తిరుమల శ్రీవారి ఆలయంలో ఈ నెల 24 నుంచి అక్టోబర్ 2 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు



**సెప్టెంబర్12,(నిజం చెప్పుతాం)**
తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 24 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాలను కన్నుల పండుగగా నిర్వహించేందుకు సమిష్టిగా పనిచేయాలని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు.

## ఎల్ఓసి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే విజయరమణా రావు



రామగుండం సెప్టెంబర్ 12, (నిజం న్యూస్) పెద్దపల్లి మండలం దేవునిపల్లి గ్రామానికి చెందిన సిలివెరీ రాహుల్,సుల్తానాబాద్ కి చింతల అలేఖ్య అనారోగ్యం కారణంగా.. హైదరాబాద్ లోని నిమ్స్,గాంధీ ఆసుపత్రుల్లో..చేరగా వారి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయక నిధి నుండి, సిలివెరి రాహుల్ కి,రూ. 2,50,000 మరియు చింతల అలేఖ్య కి రూ. 1,75,000 లక్షల రూపాయల విలువ గల ఎల్ ఓ సి చెక్కులను,శుక్రవారం రోజున పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..వారి కుటుంబ సభ్యులకు అందజేసిన,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో ఉంటున్న గార్ల రైల్వే స్టేషన్ లోని సమస్యలు పరిష్కరించాలి

**- అఖిలపక్షం యువత సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేత.**



గార్ల, సెప్టెంబర్ 12, నిజం న్యూస్: - గార్ల రైల్వే స్టేషన్ పరిశీలన నిమిత్తం రైల్వే అధికారి ఏ డి ఎన్ ఆంజనేయులు, తదితర రైల్వే అధికారులు సెప్టెంబర్ 12న విచ్చేసిన సందర్భంగాగార్ల రైల్వే స్టేషన్ ప్రధాన మౌలిక సమస్యలు,అయిన వాటర్, టాయిలెట్స్, లైట్లు, డిస్ప్లే, చెత్త చెదారం, వెయిటింగ్ హాల్, సౌకర్యాలు కల్పించాలని, అదనంగా ఫ్లాట్ఫారం పెంచాలని, మరియు అందుబాటులో జీవన్జి పల్లి, లో ఉన్న రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి, అసంపూర్తిగా పనులు నిర్మాణం చేయడం వలన, ప్రయాణికులు వర్షాకాలంలో మరియు రాత్రి సమయాలలో ఇబ్బందులు పడుతున్నందున నిర్మాణ పనులు చేసి ఇబ్బందులు లేకుండా చేయాలని, అలాగే రైల్వే స్టేషన్ కి అందుబాటులో ఉన్న రాంపురం ఏరియాలోని గ్రామాలకు, మూడో రైల్వే లైన్ పడుతున్నందున, అలాగే పాకలేటి పై రైల్వే బ్రిడ్జి ఉన్నందున సుమారు 5,వేల ప్రజలకు రాకపోకలకు రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ఏర్పాటు వెంటనే చేయాలని, తదితర సమస్యలతో అఖిలపక్షం, తరపు నాయకులు, కార్యకర్తలు, గార్ల యువత,ఆధ్వర్యంలో తరపున వినతి పత్రం అందజేసి వివరాలు కాజీపేట అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కాజీపేట, ఏడి ఈఎన్ ఆంజనేయులు, (కాజీపేట సెక్షన్ సికింద్రాబాద్ రైల్వే డివిజన్,) కు వినతి పత్రం అందజేశారు. రైల్వే అధికారి స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి ప్రధాన సమస్యలను పరిష్కరించాలని తెలియపరచి పై అధికారులకు కూడా తెలియపరుస్తానని పాల్గొన్న అఖిలపక్షం యువతకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పానుగంటి రాధాకృష్ణ, కత్తి సత్యం, రాజశేఖర్, కందు నూరి ఈశ్వర్ లింగం, పల్లె పొంగు నాగరాజు, వీరస్వామి, ఎం రమేష్, సిపియం శ్రీను, బి , రాజేశ్, కట్టెబోయిన శ్రీనివాస్, బండారు వెంకట్, అన్నము శ్రీను, షఫీ, నాగమణి, ఆటో జాని, తదితర అఖిలపక్ష నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు అధ్యక్షుడు పెద్ది బాలక్రిష్ణ అరెస్ట్



జడ్చర్ల సెప్టెంబర్ 12, (నిజం చెపుతాం) శుక్రవారం మున్నూరు కాపు సంఘం తెలంగాణ యువత ఆధ్వర్యంలో గాంధీ భవన్ ముట్టడి కార్యక్రమం ఉన్నందున ముందస్తుగా మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పెద్ది బాలకృష్ణ ను ఇంటి వద్ద అరెస్ట్ చేసిన పోలీసులు,అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్ కు తరలించారు

## ఉప రాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేసిన రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు

**-బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్.**



బయ్యారం:సెప్టెంబర్.12.(నిజం చెపుతాం)భారతదేశ ఉపరాష్ట్రపతిగా ఎన్నికై శుక్రవారం ప్రమాణస్వీకారం చేసిన సిపి.రాధాకృష్ణన్ కు బీజేపీ పార్టీ బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు.సిపి రాధాకృష్ణన్ 1957 లో తమిళనాడులో జన్మించారు.16 ఏళ్ల వయసు నుంచే ఆర్ఎస్ఎస్, జన్ సంగ్లె సంఘాలలో పని చేస్తు 1998-99 సంవత్సరంలో కోయంబత్తూరు నుంచి బిజెపి పార్టీ తరఫున ఎంపీగా గెలుపొందారు. 2004లో,2014,2019లో ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. 2004-07 వరకు తమిళనాడు బీజేపీ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. 2023లో జార ండ్ గవర్నర్ గా ఎంపికయ్యారు. 2024 లో తెలంగాణ గవర్నర్ గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. 2024 జులైలో మహారాష్ట్ర గవర్నర్ గా ఎన్నికయ్యారు.సిపి రాధాకృష్ణన్ కు ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉంది.ప్రధాని నరేంద్ర మోడీ బీసీ సామాజిక వర్గానికి చెందిన సిపి రాధాకృష్ణన్ నీతి, నిజాయితీ, నిబద్ధతకు, మారుపేరు లాంటి వ్యక్తి అని గమనించి బిజెపి పార్టీ ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా బిజెపి పార్టీ ప్రకటించడం చాలా సంతోషకరం. ఎలాంటి సమస్యలైనా సామరస్యంగా, అలవోకుగా పరిష్కారం చేసే నైపుణ్యం ఉన్నవ్యక్తి గా పేరుపొందరు.బిజెపి పార్టీ గుర్తించి ఉపరాష్ట్రపతిగా అభ్యర్థిని ప్రకటించడం చాలా సంతోషకరమని అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అత్యధిక ఓట్లతో సిపి రాధాకృష్ణన్ గెలవడం సంతోషకరమన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం..

**- కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ సంఘమిత్ర డిగ్రీ కాలేజీ భూపాలపల్లి.**

**- ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ దామర కిరణ్.**



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 12: ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జె ఎన్ యు విద్యార్థి ఎస్ఎఫ్ఐ మాజీ జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. అనంతరం ఎన్ఈపి పై సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సెమినార్ కు ముఖ్య అతిథిగా వచ్చినటువంటి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ దామర కిరణ్ మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో విఫలమయ్యాయని దుయ్యబట్టారు. అలాగే కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020 తీసుకొస్తూ పేద మధ్యతరగతి విద్యార్థులను చదువుకు దూరం చేసే లాగా ఉందన్నారు.అనంతరం ఈ యొక్క విధానాన్ని ఈ నిర్ణయాని తక్షణమే వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ యొక్క విద్యా విధానం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని వారు ఎద్దేవా చేశారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పినా హామీని నెరవేర్చాలని అన్నారు.. అనంతరం సెమినార్ ఉద్దేశించి మాట్లాడుతు.. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యను పరిష్కరించడంలో విఫలమైందని అని వారు అన్నారు మేము అధికారంలోకి రాగానే విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 15 శాతం పైన నిధులు కేటాయిస్తామని చెప్పి విద్యార్థులను మోసం చేసిందని అన్నారు. ఒక దిక్కు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు అనేకమైనటువంటి ఆటంకాలు ఎదుర్కొంటున్నారు అని వారు అన్నారు. ఈ సమస్యలను ఇలా ఉన్న ప్రభుత్వానికి పట్టడం లేదా అని ప్రభుత్వం పైన మండిపడ్డారు. ఫీజు రియంబర్స్మెంట్ 8వేల కోట్ల రూపాయల పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. తక్షణమే ఈ బకాయిలను విడుదల చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అద్దె భవనాలలో కొనసాగుతున్న గురుకులాలకు సొంత భవనాలు వెంటనే నిర్మించాలని అన్నారు. దాంతోపాటు ఇంటర్ మరియు డిగ్రీ పీజీ చదువుకునే విద్యార్థులకు జిల్లా కేంద్రంలో ఎస్ఎంహెచ్ హాస్టల్స్ పక్క భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల అందులో చదువుకునే పేద విద్యార్థులు అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. తక్షణమే సమస్యలన్నింటినీ పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులు అందరిని ఏకం చేసి భవిష్యత్తులో విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన కార్యక్రమాలు పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు, ఎస్ఎఫ్ఐ కాలేజీ కమిటీ సభ్యులు వంశీ రాజేష్, రవితేజ, శ్రీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 16 వార్డ్ లో ఫ్రైడే డ్రై డే



జడ్చర్ల సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం) శుక్రవారం మున్సిపాలిటీ నూతన భవన నిర్మాణం పరిశీలించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో కోనేటి పుష్పలత చైర్ పర్సన్ , జి లక్ష్మారెడ్డి మున్సిపల్ కమిషనర్ , విజయ భాస్కర్ రెడ్డి ఈ ఈ , సుంకసారి రమేష్, లత, మరియు వెంకటేష్, నాగరాజు, నర్సింలు నాయకులు పాల్గొన్నారు ఈరోజు 16 వార్డ్ లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని కూడా పరిశీలించడం జరిగినది వర్షాకాలం కావున సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయి కాబట్టి నీరు ఇంట్లో నిలవ ఉండకుండా ఉండాలి ఎందుకనగా లార్వాలు అభివృద్ధి చెంది వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నది అని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది

## ఓడేడు వాగు బ్రిడ్జి నిర్మాణం ప్రజల కలగానె మిగిలిపోయింది.

**- సిపిఐ ఎంఎల్ జయశంకర్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్**



జయశంకర్ భూపాలపల్లి/టేకుమట్ల (నిజం చెపుతాం) సెప్టెంబర్ 12: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గరిమిళ్ళపల్లి పెద్దపెల్లి జిల్లా మహా ముత్తారం మండలం ఓడేడు మధ్యలో ఉన్నటువంటి మానేరు వాగు ప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చిందంటే రెండు జిల్లాల ప్రజలు అటు పోవాలన్నా ఇటు రావాలన్నా ప్రాణాల అరిచేతుల పెట్టుకోవాల్సిందే అని సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ అన్నారు. శుక్రవారం ఓడేడు గర్మిళ్లపల్లి మధ్యలో ఉన్నటువంటి మానేరు వాగు విస్తృతంగా రావడంతో ఇంద్రమ్మ ఇండ్లకు ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లు అందులోనే ఉండిపోయినవి. మానేరు వాగును సందర్శించిన మల్లేష్ మాట్లాడుతూ... 2016 సంవత్సరంలో 49 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం సరిపడే బడ్జెట్ లేక పాలకుల నిర్లక్ష్యం మూలంగా మధ్యలోనే ఆగిపోయింది. బ్రిడ్జి పూర్తి కాలేదు రెండు జిల్లాల ప్రజలు రాకపోకలు ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి వర్షాకాల సీజన్లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పోవాల్సిందే, ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే చందంగా బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించకుండా ఉన్నాయన్నారు. ఇప్పుడున్నటువంటి ప్రభుత్వమైన రెండు జిల్లాల పాలకులు స్పందించి నిర్మాణ పనులు చేపట్టే విధంగా ఎక్కువ మొత్తంలో బడ్జెట్ కేటాయించి బ్రిడ్జి పనులు ప్రారంభించి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేస్తున్నాన్నారు. శుక్రవారం జిల్లా ఉన్నతాధికారులు ఓడేడు వాగును సందర్శించినారు. తక్షణమే ప్రభుత్వాన్ని నివేదిక పంపి బ్రిడ్జి పనులు ప్రారంభించే దిశగా ప్రజల కోరికను నెరవేర్చాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలనిఅన్నారు కార్యక్రమం లో రాజు పాల్గొన్నాడు.

## గౌరవ డాక్టరేట్ ఇచ్చిన ఢీల్లీ యూనివర్సిటీ కి అభినందనలు తెలిపిన పూర్వ మిత్రులు. చదువు చెప్పిన గురువులు

**- గౌరవ డాక్టరేటు ప్రజాసేవ అంకితం హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్**



తొర్రూరు టౌన్ సెప్టెంబర్ 12(నిజం చెప్పుతాం)మహబూబాద్ జిల్లా డివిజన్ పరిధిలోని స్థానిక విశ్రాంతి భవనంలోజాతీయ మానవ హక్కుల న్యాయ సేవ సంఘం అధ్యక్షులు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ సామాజిక సేవలను గుర్తించి ఇటీవల ఢిల్లీ యూనివర్సిటీ, ఇంటర్నేషనల్ అక్రిడేషన్ ఆర్గనైజేషన్ అమెరికా కలిసి. గౌరవ డాక్టరేట్ బిరుదు ను ఇచ్చారు.సామాజిక మాధ్యమంల ద్వారా ఈ విషయం తెలుసుకున్న పదవ తరగతి స్నేహితులు అందరూ కలిసి ఈ రోజు మానవ హక్కుల సంఘం జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ ను శాలువతో సన్మానించి మిఠాయి తో నోటిని తీపి చేశారు.ఈ సందర్భంగా పదవ తరగతి స్నేహితులు మాట్లాడుతూ మాతో పదవ తరగతి చదివిన హుస్సేన్ కు గౌరవ డాక్టరేట్ బిరుదు రావడం మా అందరికీ చాలా సంతోషంగా ఉందన్నారు.సమాజం గర్వించదగ్గ సేవలను అందిస్తున్న మా స్నేహితుడిని గౌరవ డాక్టర్ లభించడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి సేవలు మరెన్నో సమాజానికి అందించి మాకు మరియు సమాజానికి స్ఫూర్తిగా నిలిచిన మా స్నేహితుడు ఉండడం నాకు గర్వకారణం అని తెలిపారు.ఈ సందర్భంగా మాతో పదవ తరగతి అభ్యసించిన పదవ తరగతి స్నేహితులతో సన్మానాన్ని అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. నేను సంస్థ స్థాపించినప్పటి నాతోటి స్నేహితులు నాకు అన్నదండగా ఉంటూ సహాయ సహకారాలు అందించడం వలన నేను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానని సమాజం నేను నిర్మించిన సంస్థను నన్ను స్ఫూర్తిగా తీసుకునే స్థాయిలో ఉండడం నేను చేసే కార్యక్రమాలలో నా తోటి స్నేహితులు సూచనలు అందించడం వారు స్నేహపూర్వకంగా ఇచ్చినటువంటి సూచలు సలహాలు తీసుకొని ముమ్ముందుకు బాధ్యతయుతంగా వెలుతానని తెలిపారు.పదవ తరగతి నాతో చదివిన ఆ స్నేహితులు ఈ రోజు నన్ను సన్మానించడం సంతోషంగా ఉండడమే కాకుండా నా యొక్క బాధ్యతను గుర్తు చేసిందని తెలిపారు. అంతేకాకుండా సమాజంలో చాలామందికి మానవ హక్కుల గురించి తెలియజేయడం నా యొక్క బాధ్యత అని అన్నారు అటవీ ప్రాంతంలో నివసిస్తున్న పేద బడుగు బలహీన వర్గాలకు అండదండగా ఉంటూ మానవ హక్కులను గురించి వారికి తెలియజేస్తూ సమాజంలో వారి యొక్క జీవన విధానం మెరుగుపరిచే విధంగా చైతన్యము తీసుకొస్తామని అన్నారు. టీచర్ యాకయ్య, టీచర్ రాంబాబు, మిత్రులు యకేష్ గౌడ్, వెంకటేష్,శరత్,రాము,వీరస్వామి, ఎం వెంకటరమణ, షరతు,వల్లపు లింగరాజు,విజయ్ కుమార్,శ్రీనాథ్.యాకేందర్, రమేష్. వెంకటేష్, నాగరాజు,రాజు,శ్రీను,కృష్ణ, భరత్,యాకేష్ గౌడ్.తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**- ఏం ఎస్ పి రాష్ట్ర నాయకుడు పాశం సాంబయ్య**



గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 12 నిజం చెబుతాం గూడూరు మండలం పొనుగోడు గ్రామంలో వికలాంగులు వృద్దులు వితంతువులు గీత కార్మికులు సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఏం ఎస్ పి రాష్ట్ర నాయకులు పాశం సాంబయ్య మానుకోట వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి హాజరై వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు వృద్దులకు వితంతువులకు చేనేత కార్మికులు గీత కార్మికులు ఒంటరి మహిళలకు ఆరువేల రూపాయలు పింఛన్లు పెంచుతామని హామీ ఇవ్వడం జరిగింది ప్రభుత్వం నేటికి అమలు చేయలేదు కావున పింఛన్ల పెంపుకై ఈ నెల 15 తారీఖున స్థానిక గూడూరు మండలంలో ఉన్న ఎమ్మార్వో ఆఫీస్ ను ముట్టడిని వివిధ గ్రామాల్లో ఉన్న వికలాంగులు వృద్దులు వితంతువులు గీత కార్మికులు ఒంటరి మహిళలు ఆసరా పింఛన్ దారులు అతిధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు ఈ సమావేశంలో జిల్లా నాయకులు బుడిగే శ్రీరాములు మండల అధ్యక్షులు గుర్రం ప్రభాకర్ బొల్లం లక్ష్మణ్ శ్రీనివాస్ వికలాంగులు వృద్దులు వితంతువులు గీత కార్మికులు పింఛన్లు దారులు తదితరులు పాల్గొన్నారు

## శిథిలావస్థలో ఉన్న, ప్రభుత్వ పాఠశాలలను,కళాశాలలను,పునర్నిర్మాణం చేయాలి..ఏఐఎస్ఎఫ్



రామగుండం సెప్టెంబర్ 12, (నిజం న్యూస్) పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష కి వినతి అందజేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు. వారు మాట్లాడుతూ..సంక్షేమ హాస్టల్స్ కి సొంత భవనాలను కేటాయించాలి.విద్యారంగానికి నిధులు కేటాయించాలి అని,ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అన్నారు.ఈ కార్యక్రమంలో.. ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి ఆజాద్,జిల్లా కోశాధికారి ఎల్కపల్లి సురేష్ పాల్గొన్నారు.

# స్వస్త్ నారీ,సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం పకడ్బందిగా అమలు...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





రామగుండం సెప్టెంబర్ 12, (నిజం న్యూస్) స్వస్త్ నారీ,సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం పకడ్బందిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణ శ్రీ తో కలిసి స్వస్త్ నారీ, సశక్తి అభియాన్ కార్యక్రమం పై, అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వైద్య,కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ,సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని,కలెక్టర్ సూచించారు. మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని,విద్యాశాఖ అధికారి,సంక్షేమ శాఖ అధికారి, ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సి ఎస్టి,బీసీ,మైనారిటీ గురుకుల లోని బాలికలందరికీ స్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి,వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హైపర్ టెన్షన్,డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్,సర్వికల్ క్యాన్సర్,ఓరల్ క్యాన్సర్,అనేమియా, టీబీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని అన్నారు.గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్,ఇయర్స్ స్పెషలిస్ట్, డేర్మటాలజిస్ట్,డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకోవాలని అన్నారు.జిల్లాలోని ప్రతి గర్భిణీ మహిళ 100 శాతం ఏ.ఎన్.సి చెకప్ చేయించుకునేలా చూడాలని,పిల్లలకు అవసరమైన ఇమ్యునైజేషన్ డోసులు సకాలంలో అందించాలని అన్నారు.మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో.. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ ,జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లు లేని నిరుపేదలకు కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలి.

**- అధికారులు స్పందించి పంచకుంటే బతుకమ్మ పండుగ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోనే.**

**- సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య.**

**- గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇండ్లు లేని నిరుపేదలతో కలిసి పరిశీలించిన జి నాగయ్య.**



తొర్రూరు సెప్టెంబర్ 12(నిజం చెప్పుతాం)గత ప్రభుత్వం నిర్మించిన ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికీ ఇండ్లను పంపిణీ చేయకుండా ప్రజాధనాన్ని వృధా చేయటం సరికాదని తక్షణమే పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని పట్టణ కేంద్రంలోని గోపాలగిరి రోడ్డులో నిర్మించిన రెండు పడక గదుల ఇండ్లను ఇండ్లు లేని నిరుపేదలకు తక్షణమే కేటాయించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలతో కలిసి రెండు పడకగదుల ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జి.నాగయ్య మాట్లాడుతూ, పార్టీ ఆధ్వర్యంలో రెండు పడక గదుల ఇండ్లను ఇండ్లు లేని నిరుపేదలకు వెంటనే కేటాయించాలని పలుమార్లు ఆందోళన కార్యక్రమాలు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, అధికారులు కూడా ఇదిగో రేపు, అదిగో మాపు అంటూ కాలం వెల్లబుచ్చుతున్నారని అన్నారు. అధికారులు కూడా రాజకీయ నాయకుల వలె హామీలు ఇవ్వడం వదిలేయడమేనా అని ఆయన ప్రశ్నించారు. నాడు రాజకీయ నాయకులే అబద్ధాలు ఆడేవారని, ఇప్పుడు అధికారులు కూడా నిజాలు మాట్లాడకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అని ఎద్దేవా చేశారు. ఇటీవల రెవెన్యూ డివిజన్ అధికారిని కలిస్తే వారం రోజుల్లో ఈ సమస్య పరిష్కరిస్తానని తొర్రూరు పార్టీ మండల కమిటీకి హామీ ఇచ్చారని ఆ హామీని తక్షణమే నెరవేర్చుకోకపోతే డబల్ బెడ్ రూమ్ ఇండ్ల అర్హుల అందరినీ కలుపుకొని బతుకమ్మ పండుగ ఈ డబుల్ బెడ్ రూముల్లోనే జరుపుకొని బతుకమ్మ పండుగకు రాజకీయ నాయకులను, అధికారులను ఆహ్వానించి నూతన గృహప్రవేశ ఆతిథ్యాన్ని మీకు అందజేస్తామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఈ బతుకమ్మ పండుగకు మా కార్యాచరణ ఏమిటో చూపిస్తామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి. యాకూబ్, మండల కమిటీ సభ్యులు జమ్ముల శ్రీనివాస్, బొల్లం మమత, కొమ్మనబోయిన యాకయ్య, మార్క సాంబయ్య, డోనక దర్గయ్య, గజ్జి రామ్మూర్తి, తిమ్మిడి రవి, కొండ సంపత్, సూర యాకయ్య, వరలక్ష్మి, శోభ, షమీనా, శ్రీలత, అరుణ, స్వరూప, షకీలా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫారం గురించి ఏ డి ఈ కి చెప్తున్న కాంగ్రెస్ నాయకులు





జడ్చర్ల సెప్టెంబర్ 12, (నిజం చెపుతాం) నిన్న 3వ వార్డ్ లో ఉదయమెమోరియల్ స్కూల్ కి వెళ్లేదారిలో గల ట్రాన్స్ఫార్మర్ని ప్రమాదకరంగా ఉందని కాలనీ వాసులు పోస్ట్ చేయగా, అది తెలుసుకొని శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్న ఆదేశాల మేరకు 3వ వార్డ్ లో గల ట్రాన్స్ఫార్మర్స్ అలాగే ప్రమాదకరంగా ఉన్న పోల్స్ అండ్ కరెంట్ వైర్స్ ని విద్యుత్ అధికారులను పిలిపించి పరిస్థితులను వారికీ వివరించడం జరిగింది . ఇట్టి కార్యక్రమం లో ఏ డి ఈ చంద్ర శేఖర్ మరియు లైన్మెన్ భాస్కర్ రెడ్డి, విష్ణు మరియు ఇతర విద్యుత్ సిబ్బంది తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుక్క వెంకటేశం మరియు 3వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొక్క రాఘవేందర్ అలాగే రాజీవనగర్ కాలనీ వాసులు కాటిక శ్రీనివాసులు ఇతరులు పాల్గొనడం జరిగింది. విద్యుత్ ఏ డి ఈ చంద్ర శేఖర్ వెంటనే ఇట్టి ప్రమాదకరంగా ఉన్నవాటిని వెంటనే సేఫ్టీ ప్రేకాషన్స్ తో ప్రజలకు ఇబ్బంది కలగ కుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. వీటికి సంబందించిన పనులు వెంటనే ప్రారంభించమని కింది అధికారులకు ఏ డి ఈ చంద్రశేఖర్ గారు అదేసించడం జరిగింది.

# రుద్ర సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు చేయూత




బయ్యారం:సెప్టెంబర్.12.(నిజం చెపుతాం)మండలం ఉప్పలపాడు గ్రామ పంచాయతీ జనార్ధనపురం గ్రామానికి చెందిన రుద్ర సేవా సమితి, రుద్ర ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు బయ్యారం మండల వ్యాప్తంగా విస్తరిస్తున్నారు.జనార్ధన పురం గ్రామానికి చెందిన సింగు పూలమ్మ ఆరోగ్య పరమైన సమస్యలతో బాధపడుతున్నట్లు తెలుసుకున్న రుద్ర సేవా సమితి,రుద్ర ఫ్రెండ్స్ యూత్ తరుపున ఆ కుటుంబానికి చెయూతనందిస్తూ వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం శుక్రవారం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బైరి విశ్వనాథం గౌడ్ ఘన సన్మానం



ఆలేరు సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన బైరి విశ్వనాథం గౌడ్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు నెమలి రాజయ్య,సర్వాయి పాపన్న మోకు దెబ్బ ఆలేరు మండల అధ్యక్షులు పోతుగంటి సంపత్,మండల ప్రధాన కార్యదర్శి దూడల సాగర్,బహుజన నాయకులు సందెన శంకర్ లు కలిసి విశ్వనాథం గౌడ్ను ఘనంగా సన్మానించారు.అనంతరం విశ్వనాథం గౌడ్ మాట్లాడుతూ తనకు ఈ పదవిని అప్పగించిన సంఘం వ్యవస్థాపకులు జక్కె వీరస్వామి గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఆయన ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వైన్స్ టెండర్లలో 25% గౌడ సంఘాలకు కేటాయించాలనీ,గీతా కార్మికులందరికీ సేఫ్టీ మొకులు అందించాలనీ,పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా చెల్లింపులు తక్షణం చేయాలనీ,కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన ₹10 లక్షల ఎక్స్ గ్రేషియా హామీని అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బహుపేట కుమ్మర సంఘం ఎన్నికలు ఏకగ్రీవం



యాదగిరిగుట్ట సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని బహుపేట (కుమ్మరిగూడెం) గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం శుక్రవారం నాడు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి గోపాల్,ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ లు హాజరై సమావేశాన్ని నడిపించారు.తాజా ఎన్నికల్లో గ్రామశాఖ అధ్యక్షునిగా పారెల్లి సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శిగా గంగాధరి సాగర్,కోశాధికారిగా పారెల్లి శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి గోపాల్ మాట్లాడుతూ కాలం మారినా మన విలువలు,మన ఐక్యత మాత్రం ఎప్పటికీ మారకూడదు.సంఘం బలపడాలంటే ఒక్కొక్కరం కాకుండా అందరం కలసి ముందుకు నడవాలని అన్నారు.కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పారెల్లి మల్లయ్య,సత్తయ్య,పేదులు, సిద్ధులు,రాములు,కృష్ణ,శ్రీకాంత్,గణేష్ తదితర గ్రామ కుమ్మర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హెపటైటిస్ - బి వ్యాక్సిన్ తప్పనిసరి - డాక్టర్ మనోహర్





ఆలేరు, సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం) ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ప్రతి సిబ్బంది తప్పనిసరిగా హెపటైటిస్ – బి వ్యాక్సిన్ తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ సూచించారు.నేషనల్ వైరల్ హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రాం లో భాగంగా గురువారం ఆలేరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో హెల్త్కేర్ వర్కర్లకు హెపటైటిస్–బి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది తమ వృత్తి కారణంగా హెపటైటిస్–బి బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని,ఆసుపత్రిలో ఉపయోగించే సిరంజీలు, పనిముట్లు,ఫ్లోర్,కలుషిత వ్యర్థాలు తాకినప్పుడు ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉందని,ఇలాంటి ఇన్ఫెక్షన్ వల్ల సిరోసిస్ (కాలేయం దెబ్బతినడం),కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు.అందువల్ల హెల్త్కేర్ సిబ్బంది ముందుగానే హెపటైటిస్–బి వ్యాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.ఈ వ్యాక్సినేషన్ మూడు డోసుల్లో ఉంటుందని,ప్రస్తుతం ఇచ్చినది జీరో డోస్ మాత్రమేనని,మిగిలిన రెండు డోసులను కూడా నిర్లక్ష్యం చేయకుండా సమయానికి తీసుకోవాలని పిలుపునిచ్చారు.జిల్లాలో మొట్టమొదటగా ఆలేరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఈ కార్యక్రమం ప్రారంభించామని,త్వరలోనే జిల్లా వ్యాప్తంగా అన్ని ఆసుపత్రుల్లో పనిచేస్తున్న సిబ్బందికి వ్యాక్సినేషన్ అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ పర్యవేక్షణ అధికారి డాక్టర్ సాయి శోభ సిబ్బందిలో ఉన్న అపోహలను నివృత్తి చేశారు.అలాగే కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్,డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ యశోద,ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రామకృష్ణ,ప్రోగ్రామ్ అధికారిణి డాక్టర్ ఏ. వీణ,హెల్త్ ఎడ్యుకేటర్ బోనగిరి సత్యనారాయణ,జిల్లా ఎపిడిమాలజిస్ట్ నర్సింహా,హెచ్ఇఓ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

ఆలేరు, సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం) ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025%–%26 విద్యాసంవత్సరంకు సంబంధించి ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ఉన్నత విద్యామండలి ఆదేశాల మేరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాజారాం తెలిపారు.ఆయన వివరాల ప్రకారం సెప్టెంబర్ 18 మరియు 19 తేదీలలో విద్యార్థులు తమ అసలు సర్టిఫికెట్లతో కళాశాలలో హాజరై అడ్మిషన్ పొందవచ్చని చెప్పారు.అడ్మిషన్ కోసం విద్యార్థులు రూ.425/– చెల్లించాల్సి ఉంటుందని,అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు.

# ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ శిబిరంలో ఆలేరు విద్యార్థుల ప్రతిభ



ఆలేరు, సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం) వరంగల్ మమునూర్లోని పోలీసు శిక్షణ కళాశాలలో సెప్టెంబర్ 2 నుంచి జరుగుతున్న "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" జాతీయ సమైక్యత శిబిరంలో ఆలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి శుక్రవారం బహుమతులు అందుకున్నారు.బీహార్, జార ండ్,ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిబిరంలో రకరకాల పోటీలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.క్యాంప్ డిప్యూటీ కమాండెంట్ కల్నల్ ఎస్–ఎస్.రామదురై బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న రాష్ట్రాల సంస్కృతులు,భాషలు,ఆచారాలు,వంటకాలు,సంప్రదాయాలను పంచుకోవడంతోపాటు ఒకటే భారత్ అనే సమైక్య భావనను బలపరచడంలో ఈ శిబిరం దోహదపడుతోంది అన్నారు.ఈ సందర్భంగా ఆయన శ్రేణిక,శ్రీజ,వెన్నెల,దేవిక,అర్చనల ప్రతిభను అభినందించారు.పోలీసు శిక్షణ కళాశాల ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో శిబిర శిక్షణాధికారి లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారే,క్యాంప్ అడ్జుడెంట్ డాక్టర్ కెప్టెన్ ఎం.సదానందం,ఫస్ట్ ఆఫీసర్ దూడల వెంకటేష్,ఎన్సీసీ అధికారులు గణేష్,రవి,అంజయ్య,సజని కుమారి,సరిత,కమల్ కిషోర్,కల్పనా సింగ్,ఆర్మీ అధికారులు హవల్దార్ మేజర్ సందీప్ పాటిల్,ట్రైనింగ్ జేసీఓ అజిత్ కదం,ప్రేమ్ చౌరాసియా,దీపక్,గణేష్,ప్రవీణ్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడటమే సీతారాం ఏచూరి కి నిజమైన నివాళి - కల్లూరి మల్లేశం

ఆలేరు, సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం) సిపిఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రోజున ఆలేరు లోని స్థానిక ఆర్యవైశ్య భవనంలో సామ్రాజ్యవాదం ఎదురవుతున్న సవాళ్లు అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ. ఇక్బాల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాద ధోరణి వల్ల ప్రపంచంలో అనేక యుద్ధాలు,అల్లకల్లోలాలు జరిగి నిరపరాధ ప్రజలు బలి అవుతున్నారని పేర్కొన్నారు. అమెరికా తన ఆయుధ వ్యాపార ప్రయోజనాల కోసం దేశాల మధ్య చిచ్చు పెట్టి తమ ఖజానాను నింపుకుంటోందని విమర్శించారు. ట్రంప్ ప్రభుత్వం టారిఫ్‌ల పేరుతో పేద మరియు అభివృద్ధి చెందుతున్న దేశాలను దోపిడీ చేస్తోందని,భారతదేశంపై 50% టారిఫ్ భారం వల్ల ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని అన్నారు. అంతేకాకుండా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యవాద ధోరణికి తలొగ్గి లోపభూయిష్టమైన విదేశాంగ విధానాలతో దేశాన్ని అధోగతికి నెట్టిందని విమర్శించారు. పాకిస్తాన్‌కు అమెరికా మద్దతు ఇవ్వడం,ఉగ్రవాదానికి ఆసరా కల్పించడం అమెరికా నిజస్వరూపాన్ని బయటపెట్టిందని అన్నారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి అనేక సందర్భాలలో అమెరికా సామ్రాజ్యవాదాన్ని ఎండగడుతూ భారతదేశాన్ని హెచ్చరించారని గుర్తుచేశారు. అమెరికన్ సామ్రాజ్యవాదానికి,మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడటమే సీతారాం ఏచూరి కి నిజమైన నివాళి అని తెలిపారు. ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్,మండల నాయకులు మోరీగాడి రమేష్,జూకంటి పౌలు,నల్ల మాస తులసయ్య,వడ్డే మాను బాలరాజు,ఘనగాని మల్లేశం,పిక్క గణేష్,చౌడబోయిన యాదగిరి,మోరీగాడి చంద్రశేఖర్,చేన్న రాజేష్,మొరిగాడి అజయ్,గ్యార భాస్కర్,గ్యార అశోక్,అంజయ్య,యాసారపు ప్రసాద్,బర్ల సిద్ధులు,పారుపల్లి సత్తయ్య,గొడుగు దాసు,దండు ఐలయ్య,ఎండి. ఖలీల్,ఎండి. మతిన్,ఘనగాని రాజు,ఘనగాని కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## వర్ష బాధితులకు పరామర్శ, సాయం అందించిన కల్లూరి రామచంద్రారెడ్డి

ఆలేరు సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం) ఆలేరు పట్టణంలో కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన కుటుంబాలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి పరామర్శించారు. బాధితులకు నిత్యావసర వస్తువులను అందజేసి ఆపన్న హస్తం చాపారు. అలాగే,వర్షంలో అశోక్ లేలాండ్ గూడ్స్ వాహనం పై గోడ కూలిపోవడంతో పూర్తిగా ధ్వంసమైన ఘటనలో,బండి యజమాని పుట్ట నవీన్ గౌడ్ ను వ్యక్తిగతంగా కలసి పరామర్శించారు. అలాగే అతనికి ఆర్థిక సహాయం అందించి ధైర్యం చెప్పిన రామచంద్రారెడ్డి,ఎల్లప్పుడూ ప్రజల సమస్యలతో ఉంటానని హామీ ఇచ్చారు.



# భావి తరాలకు ఆదర్శనీయులు స్వామి వివేకానంద

**- బిజెపి నాయకులు**

మచిలీపట్నం,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో. భారతదేశం ఔనీత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని భారతీయ జనతా పార్టీ నాయకులు పేర్కొన్నారు. స్వామీ వివేకానంద అమెరికాలోని చికాగో నగరంలో ప్రసంగించి 132 సంవత్సరాలు అయిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో స్థానిక హిందూ కళాశాలలో వివేకానంద విగ్రహం వద్ద విద్యార్థులతో దిగ్విజయ్ దివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ శతాబ్దం క్రితం అమెరికాలో భారత దేశం విశిష్టత,సంస్కృతి గురించి ప్రపంచానికి తెలియచెప్పారని గుర్తుచేశారు. అప్పటి వరకు భారత దేశం పట్ల పాశ్చాత్య దేశాల్లో ఉన్న ఒక దురభిప్రాయాన్ని తొలగించారని కొనియాడారు. ఆయన గొప్పతనం అన్నితరాలకు ఆదర్శనీయమని చెప్పారు. మరీ ముఖ్యంగా యువతకు,విద్యార్థులకు స్వామి వివేకానంద బోధనలు స్ఫూర్తి దాయకమని అన్నారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పంతం వెంకట గజేంద్ర,అయోధ్య రామలింగం,పాల [illegible] హరి,రామకృష్ణ,సతీష్,రాంబాబు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



# బందరు లో ఎయిడ్స్ ప్రచార రథం ప్రారంభం

మచిలీపట్నం,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎయిడ్స్ ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ రథాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ. వెంకట్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం,అవగాహన కల్పించటానికి ఈ ప్రచార రథాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల్లో ఎయిడ్స్ పట్ల అనేక అపోహలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయడం కోసం ప్రత్యేకంగా ఈ ప్రచార రథాన్ని ప్రారంభించామని అన్నారు. అలాగే ఇతర వ్యాధుల పట్ల ఉన్న అపోహల గురించి,మరీ ముఖ్యంగా క్షయ వ్యాధి పట్ల ఎక్కువ శాతం మందికి భయం ఉందని అన్నారు. ఆధునిక వైద్యం అందుబాటులో ఉన్న నేటి రోజుల్లో వ్యాధుల పట్ల ఎటువంటి ఆందోళన అవసరం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో కె. రామారావు,వై. శశికళ, డి. ప్రశాంతి,కృష్ణ,అరుణ్ కుమార్, భట్రాజు రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి

**- మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్**

వనపర్తి మండలం రిపోర్టర్ సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలోని శాంతినగర్ పీర్లగుట్ట కాలనీలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మూత్రశాల మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని మాజీ కౌన్సిలర్ ఉంగుళం తిరుమల్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు శంకర్ విద్యాశాఖ అధికారులను కోరారు. ఐదు తరగతులకు ఒకే ఉపాధ్యాయురాలు విద్యాబోధన అందిస్తున్నారని వెంటనే ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ఐదు తరగతులకు ఒకటే గది ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అదనపు గదులను నిర్మించాలని అన్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని లేని పక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ మరియు బి ఆర్ ఎస్వి విద్యార్థి విభాగం నుండి పెద్ద మొత్తంలో నిరసన కార్యక్రమాలకు పూనుకుంటామని తెలియజేస్తున్నాం కార్యక్రమంలో సిరివాటి శంకర్ విభూది చంద్రయ్య వెంకటేష్ పాల్గొన్నారు.



# రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి..





కాకినాడ, సెప్టెంబర్ 12 (నిజం ప్రతినిధి): జిల్లా పర్యటన నిమిత్తం శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ కు విచ్చేసిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యకలాపాలపై జాయింట్ కలెక్టర్లతో సమీక్షించేందుకు కలెక్టరేట్ కు వచ్చిన మంత్రి మనోహర్ కు జేసీ రాహుల్ మీనా, ఆర్డీవో ఎస్ మల్లి ఇతర జిల్లా అధికారుల మంత్రి మనోహర్ కు సాధర స్వాగతం పలికారు.

# విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి..






**- న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం) విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ వి. రజని అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లాలోని కొత్తకోట మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని విద్యార్థులకు బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, మోటార్ వాహనాల చట్టం, ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం, ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు ఎన్ ఎ ఎల్ ఎస్ ఏ15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొత్తకోట భవనంలో జిల్లాలోని వివిధ మండలాల గణిత శాస్త్ర ఉపాధ్యాయులతో సమావేశం అయ్యి విద్యార్థుల మెరుగైన భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు మరియు ఉపాధ్యాయులకు పోష్ యాక్ట్ గురించి వివరించారు. అదేవిధంగా కొత్తకోటలోని భవితా సెంటర్ ను సందర్శించి దివ్యాంగ పిల్లలను పలకరిస్తూ పిల్లల యొక్క సామర్థ్యాల గురించి వారి ఆరోగ్య సంబంధిత విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివేకానంద, పార లీగల్ వాలంటీర్ ప్రతాపరెడ్డి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లవి మమతలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోండి నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్

తొర్రూరు టౌన్ సెప్టెంబర్ 12 (నిజం చెప్పుతాం) తొర్రూరు శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలో అంబేద్కర్ నగర్ ఆరవ వార్డుకు చెందిన మంగళపల్లి పల్లవి ఇటీవల నోటిఫికేషన్ లో ప్రైమరీ స్కూల్లో ఉద్యోగాన్ని సంపాదించడం. మరియు మంగళపల్లి మమత పల్లె దావకాన దంతాలపల్లి లో అతి చిన్న వయసులో ఉద్యోగాలు సంపాదించడం అభినందనీయమని ఈరోజు అంబేద్కర్ సెంటర్ వద్ద వారికి హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు మంగళపెల్లి హుస్సేన్. టీచర్ యాకయ్య కానిస్టేబుల్ వెంకన్న కలిసి ఘనంగా శాలువా తో సన్మానించి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరు కష్టపడి ఇష్టపడి చదివితే ఉన్నంత శిఖరాలు చేరవచ్చు అని ప్రతి ఒక్కరు వీరిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సీనియర్ టీచర్ యాకయ్య, కానిస్టేబుల్ వెంకన్న, రాజశేఖర్, పల్ల ప్రకాష్ ఆర్ఎంపీ డాక్టర్, నరేష్, మల్లయ్య, సురేషు, చంద్రయ్య, రాజు. తదితరులు పాల్గొన్నారు,



# పరిశ్రమలు మరియు డి ఈ ఈ టి సమీక్షా సమావేశం

రామగుండం సెప్టెంబర్ 12, (నిజం న్యూస్) పరిశ్రమ శాఖ పనితీరు పై అధికారులతో.. సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్. యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశ్రమ శాఖ పనితీరుపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,టీజీ ఐపాస్ కింద నూతన పరిశ్రమల ఏర్పాటుకు చేసుకున్న ప్రతి దరఖాస్తును పరిశీలించి నిర్దిష్ట గడువులోగా అనుమతులు జారీ చేయాలని,ప్రతి శాఖ వద్ద ఫైల్ మూమెంట్ ఎక్కడ ఆగడానికి వీలు లేదని,అనుమతుల జారీ అధికారులు నిబంధనలు పాటిస్తూ టైం బౌండ్ విధానంలో పని చేయాలని అన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్, పరిశ్రమ శాఖ అధికారులు,టాస్క్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను తెలుసుకొని మన విద్యార్థులకు ఆ నైపుణ్యం ఉండేలా శిక్షణ కార్యక్రమాల అమలుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. టామ్ కామ్ ద్వారా.. విదేశాలలో ఉన్న ఉద్యోగ అవకాశాలను మన యువత వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని,ఈ అంశాన్ని జిల్లా ఉపాధి అధికారి ప్రత్యేకంగా పరిరక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్,లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్,రోడ్డు రవాణా అధికారి రంగా రావు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ా



## వరద ప్రవాహం పెరిగి మానేరు వాగులో చిక్కుకున్న ట్రాక్టర్ డ్రైవర్లు

జయశంకర్ భూపాలపల్లి, టేకుమట్ల (నిజం న్యూస్) సెప్టెంబర్ 12: భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గరిమెళ్ళపల్లి ఒడేడు గ్రామాల మధ్యలో మానేరు వాగులో ప్రమాదకర పరిస్థితి నెలకొంది. అకస్మాత్తుగా పెరిగిన ప్రవాహంలో, ఇసుక కోసం వెళ్ళిన ట్రాక్టర్లు చిక్కుకుపోయాయి ట్రాక్టర్లలో ఉన్న నలుగురు డ్రైవర్లు ప్రాణాపాయ స్తితిలో చిక్కుకున్నారు. సమాచారం అందుకున్న స్థానిక ఎస్ఐ సుధాకర్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పోలీస్ సిబ్బందితో కలిసి తాడు సహాయంతో వారిని సురక్షితంగా ఒట్టుకు చేర్చారు. పోలీస్ సిబ్బంది మహేందర్, రమేష్, టి ఎస్ పి కానిస్టేబుల్ ధైర్యవంతమైన చర్యలను గ్రామస్తులు అభినందించారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ప్రభుత్వ, ప్రైవేట్ ఐ.టి.ఐలలో అడ్మిషన్‌ల కోసం దరఖాస్తులు ఆహ్వానం



మహబూబాబాద్,సెప్టెంబర్.12, టౌన్ రిపోర్టర్( నిజం న్యూస్) జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు, ఐటిఐ లలో వివిధ రకాల గ్రేడులలో ఖాళీగా ఉన్నటువంటి సీట్లను నాలుగవ దశలో వాక్ ఇన్ అడ్మిషన్ల ద్వారా తేదీ 15. 9. 2025 నుండి 30.9. 2025 మధ్యాహ్నం 1 గంట వరకు నింపబడతాయని ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ ఎన్ బాబు నేడు ఒక ప్రకటనలో తెలిపారు ఇందుకుగాను అభ్యర్థులు ఎస్.ఎస్.సి పాసై ఉండాలని తేది.01.08. 2025 తేదీ నాటికి 14 సంవత్సరాలు పూర్తి అయి ఉండాలని, ఆసక్తి ఉన్న కొత్తగా చేరే అభ్యర్థులు వెబ్సైట్లో నమోదు చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని, ఇప్పటికే నమోదు చేసుకున్న అభ్యర్థులు మళ్లీ నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. వారు వాక్ ఇన్ అడ్మిషన్ కు నేరుగా హాజరు కావచ్చని అన్నారు. 1,2 మరియు 3 దశలలో ఏటీసీ/ ఐటిఐ, ప్రైవేటు ఐటిఐ లలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకొని అట్టి ఐటిఐ లలోనూ ప్రవేశాన్ని పొందని అభ్యర్థులు నేరుగా ప్రభుత్వ ఐటిఐ ఎటిసి మరియు ప్రైవేట్ ఐటిఐ లలో ప్రవేశానికి వెళ్లవచ్చునన్నారు. ఇదివరకే దరఖాస్తు చేసుకున్న వారందరూ కూడా వాక్ ఇన్ అడ్మిషన్కు అర్హులు అన్నారు. వెరిఫికేషన్ చేసుకున్నా మరియు చేసుకొని వారు కూడా అర్హులన్నారు. అడ్మిషన్ కోసం ఆన్లైన్ దరఖాస్తు తప్పనిసరి అన్నారు. అడ్మిషన్ కోసం %ఫ్లైజూం%:ఐటిఐ.తెలంగాణ.గవర్నమెంట్.ఇన్ వెబ్సైట్ అడ్రస్ ని సంప్రదించాలన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు స్వీకరించబడిన దరఖాస్తులను వాక్ ఇన్ అడ్మిషన్ కోసం పరిశీలనలోకి తీసుకుంటారని తర్వాత వచ్చినవి తదుపరి రోజుకు స్వీకరించబడతాయని అన్నారు. 1,2 దశలలో అడ్మిషన్లలో సీట్లు పొందిన అభ్యర్థులు ఇతర ఐటిఐ లలో వెళ్లడానికి ఎంపికలను సమర్పించాలని స్లైడింగ్ ద్వారా అడ్మిషన్ పొందిన అభ్యర్థులు సవరించిన కేటాయింపులకు వెళ్లాలన్నారు. ప్రత్యేక ఐటిఐ లలో అడ్మిషన్ కోరుకునే అభ్యర్థులు సంబంధిత ఐటిఐ లకు నేరుగా హాజరు కావాలన్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే ఈ అవకాశం కలదని అన్నారు. ప్రభుత్వ ఐటిఐ/ ఏటిసి మరియు ప్రైవేటు ఐటిఐ లలో సీట్ల లభ్యతను బట్టి ప్రతిరోజు ఉదయం అప్డేట్ చేస్తామన్నారు. అభ్యర్థి తమకు ఆసక్తి ఉన్న ట్రేడ్లలో ఆరోజు ఖాళీలు అందుబాటులో ఉన్న చోటుకు హాజరు కావచ్చునని తెలిపారు. ఈ అడ్మిషన్ ప్రక్రియ మొత్తం తేదీ 15. 9. 2025 నుండి 30.9. 2025 మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందన్నారు. ఆన్లైన్లో దరఖాస్తులు తేదీ 12. 9. 2025 నుండి స్వీకరించబడతాయని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పేర్కొన్నారూ.

# జాతీయ రాజకీయాల్లో పేద బడుగు బలహీన వర్గాల కోసం మత్తున్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించిన నేత సీతారాంఏచూరి



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్,సెప్టెంబర్,12 (నిజాం న్యూస్) సిపిఎం మాజీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెరుమాండ్ల జగన్నాథం భవన్లో సీతారాం ఏచూరి గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్, ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతు కా..సీతారాం ఏచూరి 1952 ఆగస్ట్ 12వ తేదీన మద్రాసులో తెలుగు కుటుంబంలో జన్మించారు. తండ్రి సర్వేశ్వర సోమయాజుల ఏచూరి, తల్లి కల్పకం ఏచూరి ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు చెందిన వారు. ఏచూరి తండ్రి ఏపీఎస్ఆర్టీసీలో ఇంజినీర్‌గా పనిచేశారు. ఆయన తల్లి ప్రభుత్వ ఉద్యోగి. ఆమె ఇటీవలే కన్నుమూశారు. పుట్టింది మద్రాసులో అయినా ఏచూరి హైదరాబాదులోనే పెరిగారు. పదో తరగతి వరకూ ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో విద్యాభ్యాసం చేశారన్నారు.1969లో వచ్చిన తెలంగాణ ఉద్యమం సమయంలో ఆయన ఢిల్లీకి చేరుకున్నారు. అక్కడ ప్రెసిడెంట్ ఎస్టేట్ స్కూలులో చేరి సిబిఎస్ఇ హయ్యర్ సెకండరీ పరీక్షలో అఖిల భారత స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించారు ఆ తర్వాత ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఆర్థిక శాస్త్రంలో బిఎ (ఆనర్స్), జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఎంఏ చదివారు. రెండింటిలోనూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. ఆర్థిక శాస్త్రంలో పీహెచ్‌డీ కోసం ఆయన జెఎన్‌యులో చేరారు. అత్యవసర పరిస్థితి సమయంలో ఆయనను అరెస్ట్ చేయడంతో చదువు మధ్యలోనే ఆగిపోయిందని అన్నారు.ఏచూరి 1974లో ఎస్ఎఫ్ఐలో చేరారు. ఆ మరుసటి సంవత్సరం సిపిఎంలో చేరారు. జెఎన్‌యు విద్యార్థిగా ఉన్నప్పుడే 1975లో ఆయనను అరెస్ట్ చేశారు. అరెస్టుకు ముందు ఏచూరి కొంతకాలం అజ్ఞాతంలో గడిపారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పనిచేశారు. ఎమర్జెన్సీ తర్వాత 1977-78లో జేఎన్‌యూ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడుగా మూడు పర్యాయాలు ఎన్నికయ్యారు. ప్రకాశ్ కరత్‌తో కలిసి జెన్‌యులో అబేధ్యమైన వామపక్ష కోటను నిర్మించేందుకు కృషి చేశారని అన్నారు 1978లో ఏచూరి ఎస్ఎఫ్ఐ ఆలిండియా సంయుక్త కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఆ విద్యార్థి సంఘానికి అధ్యక్షుడు అయ్యారు. 1984లో ఆయనను సిపిఎం కేంద్ర కమిటీకి ఎన్నుకున్నారు. 1985లో ఏర్పడిన పార్టీ కేంద్ర కార్యదర్శివర్గంలో ఆయన సభ్యుడు. ఏచూరి, కరత్, సునీల్ మొయిత్రా, పి.రామచంద్రన్, ఎస్.రామచంద్రన్ పిళ్ళైలతో ఏర్పడిన కేంద్ర కార్యదర్శివర్గం పొలిట్‌బ్యూరో ఆదేశానుసారం పనిచేసేది.నిత్యం సోషలిజం స్థాపన కోసం ప్రతప్పించారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కుంట ఉపేందర్ పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరి కుంట్ల నాగన్న సమ్మెట రాజమౌళి, చీపిరి యాకయ్య, మహమ్మద్ రజాక్, నరసింహారావు, శ్రీరామ్ నాయక్, సైదులు, కిరణ్, కోటి, లక్ష్మయ్య, ప్రకాష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# పరిహారం వచ్చిన డబ్బులు ఇవ్వడానికి జాప్యం ఎందుకు? అంటూ 3వ రైల్వే లైన్ భూ నిర్వాసితుల ఆవేదన

**- డబ్బులు వెంటనే ఇవ్వాలి సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి డిమాండ్**



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్,12 (నిజాం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని 3 రైల్వే లైన్ వచ్చిన సందర్భంగా కురివి రోడ్ పాత గేట్ వద్ద ఇల్లు కోల్పోయిన వారికి డబ్బులు వచ్చిన ఇంతవరకు అధికారుల నిర్లక్ష్యంతో వారికి అందించకపోవడంతో ఆ ప్రాంతంలో కూల్చిన ఇండ్ల దగ్గర సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో భూ నిర్వా సితులు నిరసన ఆందోళన చేయడం జరిగింది . ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి బాధితులు భూక్య ఒంజి నాయక్ నసీమున్నీసా లు మాట్లాడుతూ థర్డ్ లైన్ కోసం మా ఇల్లు కూల్చి మమ్ముల్ని రోడ్డుమీద పడేశారన్నారు సంబంధిత రైల్వే అధికారులు నిధులు విడుదల చేసిన కూడా ఇక్కడున్న అధికారులు ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదన్నారు డబ్బులు విడుదల చేసి ఎనిమిది నెలలు కావస్తున్నా కూడా ఇంతవరకు ఆఫీసుల చుట్టూ తిప్పుతూ మమ్ములను ఇబ్బందులు పెడుతున్నారు రోడ్లమీదనే బాధితులు జీవనం కొనసాగిస్తున్నారన్నారు గత ఎన్నో ఏళ్లగా ఈ ప్రాంతంలోనే ఉండు జీవనం సాగించిన వారిని ఒక్కసారిగా ఇల్లు కూల్చి రోడ్డు మీద పడేసేసరికి ఇబ్బందులు పడుతున్నారన్నారు దేవుడు వరమిచ్చిన పూజారి అడ్డుకున్న చందంగా రైల్వే ప్రభుత్వం నిధులు విడుదల చేసినా కూడా ఇక్కడున్నటువంటి జిల్లా అధికారులు డబ్బులు ఇవ్వడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారన్నారు వెంటనే వారికి డబ్బులు అందించాలన్నారు లేని ఎడల సోమవారం రోజు సెప్టెంబర్ 15న కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బాధితులు గాడి పెల్లి సతీష్ వల్లభనేని యాదగిరి నాగేశ్వరరావు సమ్మయ్య కుర్షి సమీర్ చాంద్ పాషా అక్బర్ అలీ ఖాలీ మునిసా అజీమున్నీసా జూలై క బేగం ఖైరా బేగం గౌసియా బేగం మున్నీర్ బేగం శంషుద్దీన్ సిపిఐ నేతలు పెరుగు కుమార్ వెలుగు శ్రావణ్, మెతుకు కుమార్ నునావత్ బాలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా వ్యాపారాలు చేసుకోవాలి

**- మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**



మహబూబాబాద్, క్రైమ్ రిపోర్టర్, సెప్టెంబర్, 12( నిజాం న్యూస్ )మహబూబాబాద్ టౌన్ పరిధిలోని నర్సంపేట బైపాస్ జంక్షన్లో వ్యాపారం చేస్తున్న షాపు యజమానులతో మరియు రోడ్డుకు ఇరుప్రక్కల పుట్‌పాత్‌లపై వ్యాపారాలు నిర్వహిస్తున్న వారి దగ్గరకు వెళ్ళి ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగించకుండా తమ తమ వ్యాపారాలు నిర్వహించుకోవాలని తెలిపినారు, నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో రోడ్డు ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారని, అస్తవ్యస్తంగా వెహికల్స్ పార్కింగ్ చేస్తున్నారని ప్రజారవాణాకు మరియు ట్రాఫిక్‌కు (ట్రాఫిక్) ఇబ్బంది కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలియపరచినారు.

# సాయుధ పోరాట వారసత్వం కమ్యూనిస్టులే...

**- తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట%శీ%తో బీజేపీ కి ఎంత మాత్రం సంబంధం లేదు...**

**- సాయుధ పోరాటానికి మతం రంగు పులిమి చరిత్రను వక్రీకరించే కుట్ర...**

**- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహ రెడ్డి**

డిండి సెప్టెంబర్ 12, నిజంచెపుతాండిండి మండల కేంద్రంలో నేడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు సందర్భంగా సిపిఐ ఉద్యమ కారులు,అమరులు కృష్ణ శర్మ, ఎలిమినేటి పెద్దయ్య, చింతకుంట్ల వెంకటయ్య, స్మారక స్తూపాల వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సాయుధ పోరాట వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన మహత్తర సాయుధ పోరాటానికి రావినారాయణ రెడ్డి మద్దుమ్ మొయినొద్దీన్, దొడ్డి కొమురయ్య ల నాయకత్వంలో సాగినఈ పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి,దున్నే వాడికి భూమి కావాలని జాకీర్దారులు జమీందారులకు వ్యతిరేకంగా ప్రజల్ని విముక్తి చేయడం జరిగిందనీ అన్నారు. సాయిధ పోరాటానికి అనువంత సంబంధంలేని బిజెపి-ఆర్ యస్ యస్ ఈరోజు తెలంగాణ సాయుధ పోరాటాన్ని కూడా వారి చరిత్రగా మలుచుకోవడంలో ఇంతకంటే నీతిమాలిన రాజకీయాలు ఈ దేశంలో లేవని అన్నారు. స్వాతంత్రోద్యమంలో వీరికి సంబంధం లేదు కానీ దేశభక్తులుగా చలామణి అవుతూ రాజ్యాంగాన్ని సవరిస్తూ దేశ ఐక్యత ను విచ్ఛిన్నం చేసే బిజెపి కుట్రని ప్రజలు గమనించాలని అన్నారు.భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం దొరలు, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ప్రజలకు ఎప్పటికి స్పూర్తిదాయకమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 11 నుంచి 17 వరకు ఘనంగా నిర్వహిస్తున్నామని ఈసందర్భంగా తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో నైజాం కు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటం భారతదేశ చరిత్రలో స్వర్ణాక్షరాలతో లికించదగినదని అన్నారు. నిజాం నిరంకుశ పరిపాలనకువ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని బిజెపి ప్రభుత్వం హిందూ ముస్లింల మధ్య పోరాటంగా చిత్రీకరించడం విచారకరమనిఅన్నారు.ఈపోరాటంలో నాలుగువేల అమరవీరుల రక్త తర్పణం చేయడం జరిగిందన్నారు. దొరలు,భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి దున్నేవాడిదే భూమి కావాలని లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ కె దక్కిందన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహోత్తరమైన పోరాటాన్ని అవమానపరిచి సాయుధ పోరాట యోధులకు రావలసిన పింఛన్లను ఎత్తివేసిన హీనమైన చరిత్ర ఉందని విమర్శించారు. సెప్టెంబర్ 17 పేరుతో బిజెపి అమరవీరులను స్మరించుకోవడం సిగ్గుచేటని దీని తీవ్రంగా ఖండించారు.తెలంగాణ రైతంగా సాయుధ పోరాట వారోత్సవాలను ఈనెల 17 వరకు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో యూరియా కొరత అత్యధికంగా ఉన్నదని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పై కక్షగట్టి రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటాను ఇవ్వకుండా మోసం చేస్తుందని ఆరోపించారు.దీని మూలాన వ్యాపారస్తులు కూడా యూరియాను కృత్రిమ కొరతగా సృష్టించి బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయించడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రైతుల వ్యవసాయానికి సరిపడా యూరియాను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూము బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ,సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి,మండల సహాయ కార్యదర్శులు తిప్పర్తి విజేందర్ రెడ్డి,బొల్లె శైలేష్, మండల కార్యవర్గ సభ్యులు నూనె వెంకటేశ్వర్లు,కేశవులు,సోమిడి శ్రీనయ్య,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, సిపిఐ శాఖ కార్యదర్శులు దుబ్బ లక్ష్మ రెడ్డి, వంకేశ్వరం చక్రి,తుమ్మల శ్రీనివాస్ రెడ్డి,నాయకులు లింగమయ్య,అజయ్ శర్మ, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ ఎఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు వినయ్,జమిల్ తదితరులు పాల్గొన్నారు.



# 108 బంగారు పుష్పాలతో శ్రీవారికి అష్టదళ పాదపద్మార్చన...





**- అంగరంగ వైభవంగా స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణ మహోత్సవం.**

**-మాడవీధులలో శ్రీనివాసునికి తిరువీది ఉత్సవ సేవ.**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: సెప్టెంబర్ 12(నిజం చెపుతాం)తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ పద్మావతి అమ్మవారికి నిత్యార్చనలు పూర్తి అయిన అనంతరం నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు. బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవింద ములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో శ్రీవారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. ఉదయం 10:30లకు పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి నిత్య కళ్యాణ మహోత్సవం ఆలయ ప్రధానా అర్చకులు దిట్టకవి శ్రవణ్ స్వామి దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. నిత్య అన్న ప్రసాద వితరణలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30లకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.అనంతరం స్వామి వారు దేదీప్యమానంగా వెలుగు తున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# రియా పెయింట్స్ షాప్ ప్రారంభోత్సవం



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:సెప్టెంబర్12(నిజం చెపుతాం) భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక జగదేపూర్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రియా పెయింట్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా మైనార్టీ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఇంతియాజ్.ఈ సందర్భంగా ప్రారంభోత్సవంలో యజమానులకు శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు,మాట్లాడుతూ...పట్టణ పరిసర ప్రాంత ప్రజలు నూతన షాపును ఆదరించాలని,అదేవిధంగా నాణ్యమైన పెయింట్ ని ఇతర వస్తువులను,సరసమైన ధరలకు అందించి ప్రజల మన్ననలు,పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో షాపు యజమానులు విశాల్ కుమార్ పాండే,మహ్మద్ భాయ్,రమేష్ నాయక్ రియా పాండే,శారద పాండే,శానూర్ ఇస్తియాక్ అహ్మద్,సుక్క అశోక్,శ్రీనివాస్,వసీం రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు



మాడ్గుల సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంలోని యూరియా కోసం రైతులు రోజుల తరబడి పడి కాపులు కాస్తూ అవస్థలు పడుతున్నారు.మండలంలో అత్యధికంగా పత్తి పంటలు సాగు చేసుకుని జీవనోపాధి పొందుతారు.చేతికొచ్చిన పంటలకు యూరియా వేసే సమయంలో మండలంలో ఎక్కడ ఫర్టిలైజర్ దుకాణాలలో లేకపోవడంతో మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయానికి అడపదపవచ్చే యూరియా కోసం మండలంలోని 34 గ్రామ పంచాయతీల రైతులు అష్ట కష్టాలు పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని మండల రైతులు ఆరోపిస్తున్నారు. విషయం పై స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వ్యవసాయ అధికారులు చొరవ చూపి మండలానికి కావాల్సినంత యూరియా సరఫరా చేయాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

# శిథిల వ్యవస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ కూల్చేసిన జిహెచ్ఎంసి అధికారులు...

గండిపేట్, సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం): నగరంలో ఇటీవల కురుస్తున్న వర్షాల దృష్ట్యా శిథిలభవనాలపై జిహెచ్ఎంసి అధికారులు గుర్తించి కూల్చివేతలు చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం కార్వాన్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు గోల్కొండ జమాలీ దర్వాజా లో శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రహరీ గోడను జెసిబీలతో కూల్చివేశారు. ఈ సందర్భంగా సర్కిల్ 13 టౌన్ ప్లానింగ్ అధికారి బాలానంద స్వామి మాట్లాడుతూ ఇటీవలే కురుస్తున్న భారీ వర్షాలకు శిథిల వ్యవస్థలో ఉన్న భవనాలను గుర్తించి భవన యజమానులతో సంప్రదించి కూలుస్తున్నామని తెలిపారు. స్థానిక పోలీసుల సహకారంతో టౌన్



ప్లానింగ్ అధికారులు సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు.

# ఓటర్ల గుర్తింపు కు ప్రతి ఒక్కరూ సహకరించాలి...

**- గోషామహల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఉమాప్రకాష్...**



గండిపేట్, సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం): గోషామహల్ సర్కిల్ లో ఓటర్ ల గుర్తింపు కోసం చేపడుతున్న సర్వే కు ప్రతి ఒక్కరూ సహకరించాలి అని గోషామహల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఉమాప్రకాష్ ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ గత 25 రోజులుగా చేపడుతున్న ఓటర్ల ను గుర్తిస్తూ పూర్తి వివరాలను సేరిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 15 వ తారీఖు లోపు సర్వే పూర్తి అవుతుందని అన్నారు. ఈ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు. మొత్తం 235 మంది బూత్ లెవల్ ఆఫీసర్ (బిఎల్ ఓ) లకు ట్రైనింగ్ కూడా ఇచ్చి సర్కిల్ పరిధిలో ఓటర్ల వివరాలను సేకరిస్తున్నామన్నారు. ఇప్పటికే 80 శాతం పూర్తి అయ్యిందని పేర్కొన్నారు. ఈ నెల 15 లోపు వందశాతం ఓటర్ల పూర్తి సమాచారం సేకరించనున్నట్లు వారు తెలిపారు. అంతేకాకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అయితే సమాచార సేకరణలో ఇంటింటికి వచ్చే బి ఎల్ ఓ లకు ప్రజలు సహకరించాలని డిసి ఉమా ప్రకాష్ కోరారు.

# దుబార్ పెట్ లో మెడికల్ -హెల్త్ క్యాంప్

**- పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్**



ఇచ్చోడ సెప్టెంబర్ 12,(నిజం చెపుతాం ) ఇచ్చోడ మండల కేంద్రంలోని శుక్రవారం దుబార్ పేట్ గ్రామం లో మెడికల్ హెల్త్ క్యాంపు నిర్వహించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు జలుబు దగ్గు జ్వరములను గుర్తించి మందులు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా రక్తపోటు బీపీ మధుమేహం ,షుగర్ వ్యాధులను గుర్తించి మందులు ఇవ్వడం జరిగింది .గర్భిణీ స్త్రీలు సక్రమంగా మందులు వాడాలని తెలిపారు. ఈ వర్షాకాల నేపథ్యంలో ఇంటి చుట్టూ నీళ్లు,ట్యాంకులు, కొబ్బరి చిప్పలు పూల కుండీలలో నిల్వ ఉన్న నీటిలలో దోమల లార్వా లను గుర్తించి పారబోశారు అలాగే దోమల ద్వారా వచ్చే వ్యాధులు డెంగ్యూ,మలేరియా ,చికెన్ గునియా, లాంటి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు మన ఇంటి చుట్టూ పరిసరాలుపరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానంద రెడ్డి సిహెచ్ఓ, హెల్త్ అసిస్టెంట్ రాథోడ్ కైలాష్, ఏఎన్ఎం సుధారాణి ,పద్మ, వసంత్, సుభాష్ ,ఆశ కార్యకర్తలు , గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈఎక్స్ఓపీ పోస్టర్లను ఆవిష్కరించిన ఎస్సై పురుషోత్తం




ఇచ్చోడ సెప్టెంబర్ 12,(నిజం చెపుతాం)మండల కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర ఫోటో గ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ అసోషియేషన్ హైదరాబాద్ లో ఈ నెల 19,20,21 న, నిర్వహిస్తున్న ,ఫోటో ట్రేడ్ హైదరాబాద్ ఎక్స్పో పోస్టర్లను ఆదిలాబాద్ ఫోటో అసోసియేషన్ సభ్యులు అదేవిధంగా ఇచ్చోడ మండల కేంద్రంలో ఎస్సై పురుషోత్తం చేతులమీదుగా శుక్రవారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై పురుషోత్తం మాట్లాడుతూ మారుతున్న కాలాన్ని బట్టి నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మండల మాజీ ఎంపీపీ నిమల ప్రితం రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ లోక శిరీష్ రెడ్డి, మండల అధ్యక్షులు అజయ్ మచ్చ, జిల్లా ఫోటో గ్రాఫర్ల సంఘం అధ్యక్షులు దొడ అశోక్, ఉపా అధ్యక్షులు ముప్కాల ప్రవీణ్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాపాక విజయ్ కుమార్.మండల ఉపాధ్యాయ ఏరేకర్ దయాకర్, జనరల్ సెక్రెటరీ రేలా రమేష్.సెక్రెటరీ సుభాష్,మండల ఫోటోగ్రాఫర్స్ వారే రాజు,వంశీకృష్ణ, సతీష్, రాకేష్, విక్రమ్, రాము, పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన బోథ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



నేరడిగొండ సెప్టెంబర్ 12(నిజం చెపుతాం)ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం - ఆడే గజేందర్లి అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తుల చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్, శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు నేరడిగొండ మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన షేక్ హకీమ్ ₹ 17,500/%-% మరియు రోల్ మామడ గ్రామానికి చెందిన ఆత్రం కామిని భాయ్ ₹ 30,000/%-% రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో వెంట బోథ్ వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యకుడు ఆడే వసంత్ రావు, కుమారి %ఉరాజు% చైర్మన్ మందుల రమేష్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ మండల అధ్యక్షులు షేక్ వకీల్, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, ఆత్మ డైరెక్టర్ సింగరపు స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, యండి సద్దాం, కళ్లెం నారాయణ రెడ్డి, మురళి గౌడ్, మౌలానా,గజ్జల అశోక్, జాదవ్ గణేష్ తదితరులున్నారుపేదలకు వరం - ఆడే గజేందర్లిఅనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తుల చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్, శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు నేరడిగొండ మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన షేక్ హకీమ్ ₹ 17,500/%-% మరియు రోల్ మామడ గ్రామానికి చెందిన ఆత్రం కామిని భాయ్ ₹ 30,000/%-% రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో వెంట బోథ్ వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యకుడు ఆడే వసంత్ రావు, కుమారి %ఉరాజు% చైర్మన్ మందుల రమేష్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ మండల అధ్యక్షులు షేక్ వకీల్, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, ఆత్మ డైరెక్టర్ సింగరపు స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, యండి సద్దాం, కళ్లెం నారాయణ రెడ్డి, మురళి గౌడ్, మౌలానా,గజ్జల అశోక్, జాదవ్ గణేష్ తదితరులున్నారు

# తెలంగాణ శనగ విత్తనాలు సిద్ధం



నేరడిగొండ సెప్టెంబర్ 12(నిజం చెపుతాం )ఏమ్ సీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి చొరవ తో బోథ్,సోనాలా, బజారత్నూర్.నేరడిగొండ మండల రైతులకు తెలంగాణ శనగ విత్తనాలు సీడ్స్ డీలర్ వద్ద 15 రోజులలో అందుబాటులోకి వస్తాయని బోథ్ మార్కెట్ చైర్మన్ గంగారెడ్డి పేర్కొన్నారు మండలాల్లోని గుర్తింపు పొందిన సీడ్స్ డీలర్ల వద్ద ఈ విత్తనాలు లభిస్తాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి డైరెక్టర్ వ్యాపారులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కప్ విజేతలకు బహుమతులు అందజేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్







నేరడిగొండ సెప్టెంబర్ 12(నిజం చెపుతాం ) నెరడిగొండ మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో గత 3 రోజుల నుంచి జరుగుతున్న ఎమ్మెల్యే కప్ సాఫ్ట్ బాల్ టౌర్నమెంట్ లో విజయం సాధించిన క్రీడాకారులకు ఈరోజు ఆదిలాబాద్ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు సొంత డబ్బులతో బహుమతులు మరియు ట్రోఫీ లను అందజేశారు. ఈ సందర్భంగా సాఫ్ట్ బాల్ గర్ల్స్ లో బుగ్గరం విద్యార్థినిలు మొదటి బహుమతి, రెండవ బహుమతిగా నెరడిగొండ విజయం సాధించగా బాయ్స్ లో వచ్చేసి నెరడిగొండ మొదటి బహుమతిగా మరియు రెండవ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు ఓడిన వారు ఎప్పుడూ కూడా నిరాశచెందొద్దని ఒడిపోతేనే అనుభవం తొడవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ, సాఫ్ట్ బాల్ సెక్రటరీ గంగాధర్, బుగ్గరం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణవేణి, పిడీలు రమణ, అఖిల్, మమత, పిటి గంగమని, నాగరాజు, శ్యామ్, అనిల్, గణేష్, సాయి కిరణ్ తదితరులు ఉన్నారు

# జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డివిఎంసీగా నియామకం

**- .ఆరెల్లి మల్లేష్ మాదిగ**



బజార్హత్నూర్ సెప్టెంబర్ 12, (నిజం చెపుతాం) బజార్ హత్నూర్ మండలం కేంద్రంలోని వర్త మన్నూర్ గ్రామానికి చెందిన, ఆరెల్లి మల్లేష్ మాదిగ జిల్లా కలెక్టర్ మెంబర్ గా నియమించారు. ఈ ఉత్తర్వుల పత్రం నిన్న రాత్రి కలెక్టర్ సమావేశ మందిరంలో ఎక్సైజ్, పర్యటక శాఖ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు, పార్లమెంట్ సభ్యులు గోడెం నగేష్, శాసన సభ్యులు పాయల్ శంకర్, డిసిసిబి చైర్మన్ అడ్డి బోజరెడ్డి, జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యామల దేవి, ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని తీసుకోవడం జరిగింది..ఈ సందర్భంగా ఆరెల్లి మల్లేష్ మాదిగ మాట్లాడుతూ ప్రస్తుతం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులుగా న్యాయవాదిగా కొనసాగుతూనే గత 20 సం లుగా వివిధ స్వచ్ఛంద సంస్థలలో (ఎన్ జి ఓ) సలహాదారులుగా, సమన్వయకర్తగా సామాజిక రుగ్మతలను, వివక్షను రూపుమాపేందుకు చైతన్యం కలిగించేందుకు నా వంతు కృషి చేస్తున్న దానిని గుర్తించి ఈ గురుత్వారమైన బాధ్యతను కలెక్టర్ నాపై ఉంచినందుకు గాను రాజ్యాంగంలో పౌరులకు పొందుపరిచిన హక్కులను ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ పై నిర్వీర్యం కాకుండా దళిత, గిరిజన వర్గాలకు చైతన్యం కలిగిస్తూ వారి పక్షాన బలమైన గొంతును వినిపిస్తానని తెలియజేస్తు ఆయన అన్నారు.

# రహదారిపై మోకాళ్ళ లోతు గుంతలు




లోకేశ్వరం, సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం ) లోకేశ్వరం మండలంలోని పంచగుడి గ్రామంలో రహదారిపై మోకాళ్ళ లోతు గుంతలు ఏర్పడ్డాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షానికి భారీ వాహనాలను రహదారి పై నుండి తీసుకువెళ్లాలంటే డ్రైవర్లు భయపడుతున్నారు. రోడ్డు బాలేకపోవడంతో వాహనాల టైర్లు బురదలో ఇరుక్కు పోతున్నాయని, ఇలా అయితే లోకేశ్వరం మండలంలోకి రాకపోకలు రవాణా సౌకర్యాలు తగ్గి, అభివృద్ధి వెనుకంజ పడుతుందని లోకేశ్వర మండల ప్రజలు వాపోతున్నారు. అధికారులు ఇప్పటికైనా చొరవ చూపి రోడ్డును బాగు చేయించగలరని కోరుతున్నాను.



# ఇంచార్జి మంత్రులు పర్యటనలు కాదు..

**- ఇ%శీ%దూరు అభివృద్ధి చేయడం.**





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం):నిజామాబాద్ జిల్లా లో బీజేపీ జిల్లా అధ్యక్షులు. కులాచారి.దినేష్ ఇందూరు బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు.కులాచారి.దినేష్.మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ,కామారెడ్డిలో బీసీ సభ పేరుతో మైనార్టీ సభ నిర్వహించడం దురదృష్టకరం. వరద బాధితుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపడం ప్రజల పట్ల మీకు ఉన్న శ్రద్ధ ఏంటో ప్రజలకు అర్థం అయింది వరద బాధితులకు కామారెడ్డిలో 11,500 రూపాయలు పంపిణీ చేశారు. కానీ దాని కన్న ఎక్కువ నష్ట పోయిన సిరికొండ,దర్పల్లి, బీంగల్,వాడి,నడ్మి తండా, బీరప్ప తండా,కొండూరు, గడ్కోల్,ఒన్నాజిపేట,పెద్ద వల్గొట్,చిన్న వల్గొట్, సాలూర,నవీపేట్,రెంజల్ గ్రామాల్లో ప్రజలు అన్నీ కోల్పోయారు.అక్కడ ఎవరైనా బతికి ఉన్నారా లేదా అనే లెక్కలు కూడా ఏమైనా ఉన్నాయా లేదా ప్రజల బాధలు మీకు అక్కర లేదా మా రూరల్ ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం,ఎమ్మెల్యే మాత్రం ఫొటో షూట్లలో మునిగిపోయరు.అతను డాక్టర్ వృత్తి మర్చిపోయి షూట్ లకు టైం కేటాయించడం సిగ్గు చేటు ఇందూరు జిల్లాలో ఎంత నష్టం జరిగిందో ఇక్కడ పర్యటిస్తున్న మంత్రులకు అవగాహన ఉన్నదా? వరద బాధితులకు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని మేము కోరినా, జిల్లా యంత్రాంగం స్పందించలేదు.పార్లమెంట్ సభ్యులు.అర్వింద్.ధర్మపురి ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ జిల్లా ఐఎంఏ డాక్టర్ లతో నేను మాట్లాడి హెల్త్ క్యాంపులు నిర్వహించను కామారెడ్డిలో సభ కోసం మంత్రి సీతక్క కొన్ని రోజులుగా అక్కడే గడుపుతూ అన్ని ఏర్పాట్లు చేస్తుంది కానీ ప్రజల వద్దకు వెళ్లలేదు.బాధితల కు న్యాయం చేయలేదు ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి.బీసీల పేరుతో సభ పెట్టి మైనార్టీ ఓట్లు సాదించడమే వారి లక్ష్యం.జిల్లాలో 6 నియోజకవర్గాలకు మీ కాంగ్రెస్ పార్టీ నుంచి బీసీలు ఇంచార్జిగా లేరా? బీసీలను మోసం చేసే రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బహిర్గతం చేయాలి.ఇదే కాకుండా,ముదిరాజ్ బిడ్డ అయిన మంత్రి.శ్రీధర్ రావు ఈ రోజు జిల్లా పర్యటనకు వస్తున్నారు.అభివృద్ధి కోసం కాదు ముఖ్యమంత్రి మొప్పు కోసం పర్యటన చేస్తున్నారు.అని మాకు సృష్టంగా అర్థం అయింది మా డిమాండ్ స్పష్టంగా ఉంది మైనార్టీలను మినహాయించి బలహీన వర్గాలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలి.దీని కోసం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది.ఈ నెల 15న కామారెడ్డిలో జరుగుతున్న సభ బీసీలకు సంబంధం లేదు. అది పూర్తిగా మైనార్టీ సభ.అందువల్ల బలహీన వర్గాలు,బీసీ సంఘాలు ఆ సభకు దూరంగా ఉండాలి అ సభ ను బహిష్కరించాలని కోరుతున్నాం మహేష్ కుమార్ గౌడ్ ను సాకుగా చూపి బీసీలను నిండా ముంచుతున్నారు కాంగ్రెస్ బీసీ ల వ్యతిరేకి కాంగ్రెస్ నాయకులు బిజెపి మీద మాట్లాడం మానుకోవాలి లేకపోతే ప్రజలు తగిన బుద్ధి చెప్తారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ,న్యాలం రాజు, కార్పొరేటర్లు ప్రమోద్,మాస్టర్ శంకర్,మల్లేష్ గుప్తా,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఓం సింగ్,జిల్లా కార్యదర్శి దాంపల్లి జ్యోతి,జిల్లా మీడియా ఇంచార్జి పుట్ట వీరేందర్ జిల్ల కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి,అంబదాస్,నాగరాజ్, హరీష్ రెడ్డి,సందీప్,బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలి: కార్పొరేటర్ బన్నాల

**- కార్పొరేటర్ వాటర్ వర్క్స్ అధికారులతో సమీక్ష సమావేశం**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం) చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ వాటర్ వర్క్స్ అధికారులు డీజీఎం రజనీకాంత్ మేనేజర్ లావణ్య సత్యనారాయణ తో కలిసి కార్పొరేటర్ కార్యాలయంలో డివిజన్లోని శాంక్షన్ అయిన పనులను చేయాల్సిన నూతన పనులకు ప్రతిపాదనలు తయారు చేయాల్సిన విషయాలపై సుదీర్ఘంగా సమావేశంలో చర్చించారు డివిజన్లోని చిల్కానగర్, బీరప్ప గడ్డ, మరియు 25 కాలనీలో సీవరేజ్ మరియు వాటర్ పైప్ లైన్ల నిర్మాణం కోసం నూతన ప్రతిపాదనలు తయారు చేయాలని అదేవిధంగా శాంక్షన్ అయిన పనులను వెంటనే పూర్తిచేసే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని, పనులు జరుగుతున్న సమయాన కచ్చితంగా పర్యవేక్షణ ఉండాలని వారిని ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

## మీర్పేట్ హౌసింగ్ బోర్డు లో వాటర్ వాష్ సెంటర్ ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం)ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డిగారు ముఖ్య అతిథిగా హాజరై హౌసింగ్ బోర్డు వాటర్ వాష్ సెంటర్ ప్రారంభించారు. నిర్వాహకులు కాంగ్రెస్ నాయకులు సి హెచ్ సురేష్ ముఖ్య అతిథులు పరమేశ్వర్ రెడ్డి కి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి తనను ఆహ్వానించిన నిర్వాహకులను అభినదిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. యువత కాలయాపన చేయకుండా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని, వ్యాపారవేత్తలుగా ఎదగాలని, ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలనువినియోగించుకోవాలని పేర్కొన్నారు దేశ భవిష్యత్ కి యువతే వెన్నెముక అన్నారు. హౌసింగ్ బోర్డు వాటర్ వాష్ సెంటర్ నిర్వాహకులు మన్నికైన సేవలందించి వినియోగదారుల మన్ననలు పొంది వ్యాపారాభివృద్ధి పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన ప్రెసిడెంట్ కప్పర్ సాయి కిరణ్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు బండిరాల కిషోర్, రాయని ఉదయ్ కిరణ్, మల్లేష్, సురేష్ గౌడ్, అజీజ్, జిల్లా అగ్రికల్చర్ మార్కెటింగ్ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, ఆకాష్, మహేందర్, బాలకృష్ణ, బీసీ సంగం జేఏసీ చైర్మన్ వెంకన్న గౌడ్, చిన్న, రాజు, నవీన్ గౌడ్, జెమినీ, గణేష్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజేష్, తరుణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రోను సందర్శించిన నారాయణపేట సైన్స్ ఉపాధ్యాయులు



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 ( నిజం చెపుతాం) శుక్రవారం రోజు దేశంలోనే ఎంతో ప్రత్యేక త కల్గిన శ్రీహరికోట సతీష్ ధావన్ ఉపగ్రహ రాకేట్ల ప్రయోగ కేంద్రాన్ని శుక్రవారం నారాయణ పేట జిల్లా సైన్స్ ఉపాధ్యాయులు సందర్శించారు. జిల్లా సి వి రామన్ సైన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో 90 మంది ఉపాధ్యాయులు ఉపగ్రహ శాస్త్ర సాంకేతిక రంగాలకు సంభందించిన అనేకవిషయాలపై అవగాహన పొందారు. ఇప్పటివరకు శ్రీహరికోట నుండి ప్రయోగించిన ఉపగ్రహాలు పొందుతున్న ప్రయోజనాలు, భవిష్యత్తులో చేయబోతున్న ప్రయోగాల వివరాలు అక్కడి శాస్త్రావేత్తలు వివరించారు. ఇస్రోలోని రాకెట్ లాంచింగ్ స్టేషన్స్ ను, రాకెట్ రూపొందించే ప్రాంతాలను, ప్రయోగ పర్యవేక్షణ కేంద్రంను, వారు ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం వివిధ ప్రదేశాలను సందర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీ గోవిందరాజులు, సి ఎం ఓ రాజేంద్ర కుమార్, ఏ ఎం ఓ విద్యాసాగర్, జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్, ఎస్ ఓ నాగార్జున రెడ్డి ,శ్రీనివాస్, యాదయ్య శెట్టి ,సివి రామన్ సైన్స్ ఫోరం అధ్యక్షులు బిజీ కనుకప్ప సెక్రెటరీ రాములు సంఘ బాధ్యులు కృష్ణారెడ్డి జనార్దన్ రెడ్డి మరియు వార్ల మల్లేష్ రవీందర్ రెడ్డి రవీందర్ రెడ్డి నరేష్ సంజీవ్ తిప్పన శశి కుమార్ కుక్కల శ్రీనివాస్ రాజు నాయక్ అనిల్ నాయక్ రాజారత్నం నర్మదా శ్రీదేవి నిర్మల మహేశ్వరి స్వప్న భానుప్రియ శైలజ శ్రీదేవి వివిధ సైన్స్ ఉపాధ్యాయులు శ్రీహరికోట సందర్శనలో పాల్గొన్నారు.

## పరామర్శించిన పిట్లం మర్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి





కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ సెప్టెంబర్ 12 మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో ధూపసింగ్ తాండ గ్రామంలో పిట్లం మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీ బలరాం నాయక్ గారి గత కొన్ని రోజులుగా ఆరోగ్యం బాగోలేదని తెలుసుకొని పరామర్శించడానికి పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్ మమ్మద్ నగర్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి కామారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్ మరియు ఈ కార్యక్రమంలో ఎస్టి మండల అధ్యక్షులు సవైసింగ్ మహమ్మద్ నగర్ మండలం యువజన అధ్యక్షుడు రాథోడ్ మరియు నర్సింగ్ రావు పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కురుమ నరసింహులు వీరు శ్రీ బలరాం నాయక్ గారిని ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని మరియు ఏ కష్టం వచ్చినా కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని చెప్పారు

## ఏచూరి ఆశయాలు సాధిస్తాం..

**- సీపీఎం మండల కార్యదర్శి అనంత ప్రకాశ్**



- సెప్టెంబర్ 12 పాలక వీడువీడు నిజం చెపుతాం న్యూస్ సీపీఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆశయాలను సాధిస్తామని సీపీఎం మండల కార్యదర్శి కందగట్ల అనంతప్రకాశ్ పేర్కొన్నారు. ఏచూరి వర్ధంతి సందర్భంగా పాలకవీడు మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామంలో పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనంత ప్రకాశ్ మాట్లాడుతూ ప్రపంచంలో కమ్యూనిజం వేగంగా విస్తరిస్తుందని భవిష్యత్ మొత్తం మనదేనని పేర్కొన్నారు. దేశంలో విపరీతంగా పెరిగిపోతున్న కుల, మత రాజకీయాలపై పోరాడాల్సిన అవసరముందన్నారు. ఏచూరి ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దొంగల వెంకటయ్య, మండల కమిటీ సభ్యుడు దిద్దకుంట్ల పురుషోత్తం, గ్రామ కార్యదర్శి తొర్రికొండ వెంకన్న, కార్యకర్తలు దిద్దకుంట్ల రాంరెడ్డి, సాముల నాగిరెడ్డి, గొడ్డటి నందయ్య, బొగ్గారపు సైదులు, దొంగల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తులు చేపించండి..

ఇల్లంతకుంట సెప్టెంబర్ 12(నిజం చెపుతాం) అనంతారం గ్రామం నుండి రహీంఖాన్‌పేటకు వెళ్లే రహదారి ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా అడుగు అడుగున గుంతలతో రోడ్డు తీవ్రంగా దెబ్బతింది.గుంతల మయం కావడంతో ఈ మార్గంలో నడిచే బస్సు సర్వీసులు నిలిచిపోయాయి.దీంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అనంతారం గ్రామస్థులు మాట్లాడుతూ.మేము సిరిసిల్లకు వెళ్లాలంటే ఇల్లంతకుంట మీదుగా తిరగాల్సి వస్తోంది.రహీంఖాన్‌పేటఅనంతారం మీదుగా నడిచే బస్సులు కూడా ఇప్పుడు అనంతారం వరకు రావడం లేదు.డిపో అధికారులను అడిగితే.రోడ్డు బాగాలేదని సమాధానం ఇస్తున్నారు.మండల అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా వారు పట్టించుకోవడం లేదు.ఇప్పటికైనా గ్రామ ప్రజలు తమ సమస్యలను.మండల అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి ఎమ్మెల్యే దృష్టికి తీసుక వెళ్లి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కాంగ్రెస్ నేతలు



నాగారం సెప్టెంబర్ 12. నిజం చెపుతాం సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పరిశీలించారు.తొలసురు బజార్ బుక్కరాజు సోమయ్య నివాసం వద్దనుండి జనగామ.. సూర్యాపేట రహదారి వరకు సిసి రోడ్ పనులు వేగంగా జరుగుతున్నాయి.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన కర్తవ్యం అని, అభివృద్ధి కార్యక్రమాల్లో ఎలాంటి రాజి ఉండదు, గ్రామ ప్రజల సౌకర్యార్థమే ఈ రోడ్డు నిర్మాణం చేపట్టామని తెలిపారు.కాంగ్రెస్ గ్రామ శాఖ, నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ నేతలు తరఫున తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర నాయకులు ఎర్ర యాదగిరి, బత్తుల కరుణాకర్, పిఎసిఎస్ డైరెక్టర్స్ రావుల సత్తయ్య, అవిలయ్య, వల్లాల భాను ప్రకాష్ యాదవ్, కల్లెట్లపల్లి రమేష్, యాట భాస్కర్, బొంద కోళ్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు

## ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి: యం రాంబాబు.



హుజూర్ నగర్ సెప్టెంబర్ 12 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ పట్టణంలో ఆల్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం) మండల ప్రథమ మహాసభ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో నందిపాటి సైదులు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి యం. రాంబాబు మాట్లాడుతూ, దేశంలోనూ రాష్ట్రంలోనూ ప్రజలకు నిత్యావసర సరుకులు చేయడంలో డ్రైవర్లు కీలకపాత్ర పోషిస్తున్నప్పటికీ, వారికి కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి భద్రత కల్పించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారుడ్రైవర్లు, వర్కర్ల సంక్షేమం కోసం వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ₹10 లక్షలు, సహజ మరణానికి ₹5 లక్షలు, అంగవైకల్యం కలిగితే ₹3 లక్షలు పరిహారం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఅలాగే ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఆటో కార్మికుడికి ₹12,000 సహాయం అందించాలనీ, ప్రభుత్వం విచ్చలవిడిగా ఆటో డ్రైవర్లకు విధిస్తున్న చలానాలు ఆటో కార్మికులపై భారమవుతున్నందున తక్షణమే ఉపశమనం కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటి యుజిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, యల్క సోమయ్య గౌడ్, ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గండు ఉపేందర్ గౌడ్, అనిల్ కుమార్,తండు వినోద్, యం విజయ్, బాల సైదా, నాగరాజు, శివ, రాజు, అంజయ్య, సతీష్, లక్ష్మయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఏచూరి సీతారాం ఆశయాలు సాధిస్తాం

**- సిపిఎం మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్**



హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 12 నిజం చెపుతాం న్యూస్ (రూరల్)హుజూర్నగర్ మండలం శ్రీనివాసపురం గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి సిపిఎం మాజీ ప్రధాన కార్యదర్శి ఏచూరి సీతారాం ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు మండలం కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్ మాట్లాడుతూ ప్రపంచంలో కమ్యూనిజం వేగంగా విస్తరిస్తుందని భవిష్యత్తు మొత్తం మనదేనని పేర్కొన్నారు దేశంలో పెరిగిపోతున్న కులం మత రాజకీయాలపై పోరాల్సిన అవసరం ఉందన్నారు ఏచూరి ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుదామని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తంగిళ్ళ వెంకటచంద్ర షేక్ సైదా షేక్ ఖాసిం అధ్యక్షులు తంగిళ్ళ గోపరాజు సభ్యులు వీరస్వామి శ్రీను వీరబాబు లోకల్ అంజయ్య భూక్య సైదమ్మ భూక్యె నంద సాధినేని అన్నపూర్ణ ఉదయగిరి వీరయ్య శైలజ వెంకటమ్మ పుష్ప భాగ్యలక్ష్మి నాగరాజు సంజీవ్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే

**- మాజీ మంత్రి జగదీష్ రెడ్డి పై తుంగతుర్తి శాసనసభ్యులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం**

**- నాగారం మండల బీఆర్ఎస్ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య**



నాగారం సెప్టెంబర్ 12. నిజం చెపుతాంతుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే అని నాగారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య అన్నారు. శుక్రవారం నాగారం మండలం నాగారం బంగ్లా ఎక్స్ రోడ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు గుంట కండ్ల జగదీష్ రెడ్డి పై గురువారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. గత కొన్ని రోజులుగా రైతులు మండల కేంద్రాల్లో క్యూలైన్లు కట్టి యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, జూలై ఆగస్టు నెలలో ఇవ్వాల్సిన కాలేశ్వరం జలాలను ఆలస్యంగా చేశారని, గత పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో ఉమ్మడి జిల్లా మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి నాయకత్వంలో, తుంగతుర్తి మాజి శాసనసభ్యులు డా గాదరి కిషోర్ కుమార్ నాయకత్వంలో తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది అని అన్నారు. అలాంటి వ్యక్తులపై గురువారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ చేసిన వ్యాఖ్యలను నాగారం బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మళ్లీ ఎన్నికలు వస్తే కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండ గాని అంబయ్య, మండల అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళి, మండల యూత్ అధ్యక్షులు ఈదుల కిరణ్, బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు దోమల బాలమల్లు, చిప్పలపల్లి చిరంజీవి, కూరం వెంకన్న, యారాల నరసింహారెడ్డి, చిప్పలపల్లి సోమయ్య, కన్నబోయిన మల్లేష్, కుంటపల్లి సుధాకర్, తిగుళ్ల యాదగిరి, నాగార్జున, మణికుమార్, శ్రీనివాస్ రెడ్డి, సురేష్ రెడ్డి, చిప్పలపల్లి పండు. తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ నేత ధనుంజయ నాయుడు కు ఘన సన్మానం



గరిడేపల్లి సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం) ఇటీవల మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జరిగిన సిపిఐ రాష్ట్ర మహాసభల్లో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన ధూళిపాళ ధనుంజయ నాయుడుకు గరిడేపల్లి మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. శుక్రవారం రోజు మున్నూరు కాపు సంఘం గరిడేపల్లి మండల అధ్యక్షుడు కడియాల అప్పయ్య నాయకత్వంలో కందుల వెంకన్న కాలం సైదులు తాళ్లూరు విజయ్ తదితరులు హాజరై శాలువాతో సన్మానించిన అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ధనుంజయ నాయుడు మాట్లాడుతూ పార్టీ 100వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ఈ తరుణంలో తెలంగాణ రాష్ట్రంలో అలాగే దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టుల పునరేకీకరణ జరుగుతున్న నేపథ్యంలో దేశంలో కులం మతం లాంటి అసమానతలను రెచ్చగొట్టి మతం పేరుతో రాజకీయం చేసుకుంటూ దేశాన్ని ముక్కలు చేసేందుకు బిజెపి చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొట్టాలని ఒకపక్క ఓట్ల చోరీ చేస్తూ, మరోపక్క వ్యవసాయని ధ్వంసం చేసేందుకు గత సంవత్సరం మూడు నల్ల చట్టాలు తెచ్చి రైతాంగం నడ్డి విరిచేందుకు ప్రయత్నించారని యూరియా కొరత సృష్టించి రైతాంగానికి అవసరమైన యూరియా సరఫరా చేయలేక కేంద్ర ప్రభుత్వం చేతులెత్తేసిందని ఈ పరిస్థితుల్లో కమ్యూనిస్టులపై మరింత బాధ్యత పెరిగిందని క్షేత్రస్థాయిలో పార్టీని విస్తరింపజేసి ప్రజాసంఘాల నిర్మాణం చేసి కమ్యూనిస్టు పార్టీకి పూర్వ వైభవం తేవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని ఈ సందర్భంలో రాష్ట్ర కమిటీ లో తనకు స్థానం కల్పించిన రాష్ట్ర పార్టీ కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు జాతీయ నాయకులు పల్లా వెంకటరెడ్డికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ బెజవాడ వెంకటేశ్వర్లకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. తన ప్రాధాన్యతను గుర్తించి సన్మానం చేసిన గరిడేపల్లి మండలం మున్నూరు కాపు సంఘ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు అండదండ ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండ నర్సయ్య,దర్శనాల శంకరయ్య

**- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



వేములవాడ,సెప్టెంబర్ 12,(నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలలోని కొనరావుపేట మండల ప్రాథమిక వ్యవసాయ కమిటీ ఛైర్మన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ బండ నర్సయ్య,వట్టిమల్ల మాజీ సర్పంచ్,మాజీ ఎంపీటీసీ దర్శనాల శంకరయ్య తదితరులతో కలసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఫ్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బీసీ బిడ్డ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ వేములవాడ నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నాడని వారి నాయకత్వంలో పని చేస్తూ ముందుకు పోతామన్నారు.

# రియా పెయింట్స్ షాప్ ప్రారంభోత్సవం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:సెప్టెంబర్12(నిజం చెపుతాం) భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక జగదేపూర్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రియా పెయింట్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా మైనార్టీ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఇంతియాజ్.ఈ సందర్భంగా ప్రారంభోత్సవంలో యజ మానులకు శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు,మాట్లాడుతూ...పట్టణ పరిసర ప్రాంత ప్రజలు నూతన షాపును ఆదరించాలని,అదేవిధంగా నాణ్యమైన పెయింట్ ని ఇతర వస్తువులను,సరసమైన ధరలకు అందించి ప్రజల మన్ననలు,పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో షాపు యజమానులు విశాల్ కుమార్ పాండే,మహ్మద్ భాయ్,రమేష్



నాయక్ రియా పాండే,శారద పాండే,శానూర్ ఇస్తియాక్ అహ్మద్,సుక్క అశోక్,శ్రీనివాస్,వసీం రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్బంగా సేవా పక్ష కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: సెప్టెంబర్ 12(నిజం చెపుతాం) భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17వ తేదీ నుండి గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి అక్టోబర్ 2వ తారీకు వరకు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న "సేవాపక్షం"కార్యక్రమంలో భాగంగా నేడు భువనగిరి పట్టణ సేవ పక్షం కన్వీనర్ కొల్లోజు శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యాలయంలో పట్టణ కార్యశాల నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సేవాపక్షం కో-కన్వీనర్ మాధురి చంద్ర మాట్లాడుతూ...ఈ సమావేశాన్ని ఉద్దేశించి స్వచ్ఛ భారత్,రక్తదాన శిబిరం,పేదలకు,వికలాంగులకు సహకరించడం వంటి తదితర సేవా కార్యక్రమాలు చేపట్టి "సేవాపక్షం"విజయవంతం చేసేందుకు చేపట్టవలసిన కార్యాచరణను గురించి సమావేశంలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం మాట్లాడుతూ...భువనగిరి పట్టణంలో సేవా పక్ష కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవా పక్షం కో కన్వీనర్ లు ఇండ్ల




సత్యవతి కొలిచెలిమ మల్లికార్జున్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్ మరియు సీనియర్ నాయకులు పాదరాజు ఉమా శంకర్రావు,మంగు నర్సింహ్మా రావు,ఉడుత భాస్కర్,కానుకుంట్ల రమేష్,కట్టమోజు ఉషా కిరణ్,తెల్జూరి శివ లింగం,తాడూరి రాజ్ కుమార్,రావుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం కృషి చేయాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం**

మునుగోడు సెప్టెంబర్ 12 (నిజం న్యూస్): భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రధమ పాత్ర పోషించిన వ్యక్తి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శుక్రవారం సిపిఎం జాతీయ మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కమ్యూనిస్టు కార్యకర్త సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు దక్షణాది రాష్ట్రాలలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేసిన నాయకుడిగా ఢిల్లీ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో గొప్ప నాయకుడిగా ఆల్ ఇండియా కార్యదర్శిగా పనిచేసినారు అని తెలిపారు. సిపిఎం ఆల్ ఇండియా కార్యదర్శిగా పనిచేస్తూ వారు మరణించడం జరిగిందని తను విద్యార్థి దశ నుండే పీడిత ప్రజలని ఏకం చేయడం కోసం , శ్రామిక వర్గాల కోసం అహర్నిశలు పోరాటాలు చేసినటువంటి వ్యక్తి అని అన్నారు . ప్రపంచ దేశాలలో కమ్యూనిస్టులని ఏకం చేయడం



కోసం కృషి చేసిన వ్యక్తి తెలుగు రాష్ట్రాల్లో పుట్టి ప్రపంచ దేశాల కమ్యూనిస్టులను ఏకం చేయడం కోసం కృషి చేసినటువంటి వ్యక్తి అలాంటి గొప్ప వ్యక్తి మన మధ్య లేకపోవడం పార్టీకి తీరని లోటుని వారి ఆశయ సాధన కోసం ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్, యాస రాణి శ్రీను,వేముల లింగస్వామి,వడ్లమూడి హనుమయ్య, కట్ట లింగస్వామి , కొంక రాజయ్య , బొడ్డుపల్లి నరేష్ , యాస రాణి వంశీ , యాట శ్రీకాంత్, సింగారం, మహేందర్ తదితరులు ఉన్నారు...

# డిజిటల్ లైబ్రరీ సేవలను వినియోగించుకోవాలి




**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం)జిల్లాలోని నిరుద్యోగ యువత, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.శుక్రవారం జిల్లా గ్రంథాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ గ్రంథాలయానికి వచ్చిన పాఠకులకు పలు సూచనలు చేశారు. డిజిటల్ గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న సేవల గురించి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ గ్రంథాలయం ద్వారా పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే అభ్యర్థులకు కావాల్సిన అన్ని రకాల సమాచారం, దినపత్రికలు, ఆన్లైన్ క్లాసులు అందుబాటులో ఉన్నాయని వీటిని ఆసక్తి కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా జిల్లా గ్రంథాలయం భవనం మొదటి అంతస్తు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. భవన నిర్మాణ విషయంలో అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.



# రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయండి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం)శుక్రవారం కలెక్టర్ తన చాంబర్లో మున్సిపాలిటీ, రోడ్లు భవనాలు, పబ్లిక్ హెల్త్ అధికారులతో రోడ్డు విస్తరణ పనులు, ఆయా మున్సిపాలిటీలలో పబ్లిక్ హెల్త్ ద్వారా పూర్తి చేయాల్సిన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు.రోడ్డు విస్తరణ పనులపై మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోతున్న కుటుంబాలలో ఇప్పటికే 23 కుటుంబాలకు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని మిగిలిన అర్హులైన వారికి టిడిఆర్ కింద లబ్ధి చేకూర్చడం జరుగుతుందని అందువల్ల రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న నిర్మాణాలను వెంటనే తొలగించే ప్రక్రియ మొదలు పెట్టాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.ఇప్పటికే చాలా అయిందని ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే నిర్మాణాలను తొలగించే ప్రక్రియ మొదలు పెట్టాలన్నారు. అదేవిధంగా రోడ్డు పక్కన ఆక్రమణ చేసిన యజమానులకు నోటీస్ జారీ చేసి అక్రమ నిర్మాణాలు తొలగించాలని సూచించారు.పానగల్, పెబ్బేరు రోడ్డు విస్తరణకు సంబంధించి రోడ్డు పై ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ లు మార్చే ప్రక్రియ మొదలు పెట్టాలని అందుకు అవసరమైన నిధులు విద్యుత్ శాఖకు బదలాయించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. నిర్దేశించిన అలైన్మెంట్ ప్రకారం బి.టి. రోడ్డు వేసే ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని రోడ్లు భవనాల శాఖ ఇంజనీరును ఆదేశించారు.పబ్లిక్ హెల్త్ పై సమీక్ష నిర్వహిస్తూ ఇప్పటికే టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధుల ద్వారా వనపర్తి జిల్లాలోని ఆయా మున్సిపాలిటీలలో మంజూరు అయిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి.చేయాలని పబ్లిక్ హెల్త్ కార్యనిర్వహక ఇంజనీరును ఆదేశించారు.డ్రైన్, సెంటర్ లైట్, మినీ ట్యాంక్ బండ్, పార్కు, ఓపెన్ జిమ్, సమీకృత మార్కెట్ తదితర అభివృద్ధి పనులను నిర్ణిత గడువులో పూర్తి.చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు విస్తరణ సందర్భంగా పబ్లిక్ హెల్త్,రోడ్లు భవనాల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రోడ్డు వేశాక పబ్లిక్ హెల్త్, మున్సిపాలిటీ వారు రోడ్డు ను తవ్వే చర్యలు ఉండకూడదని,ఏదైనా ముందుగానే సమన్వయం చేసుకొని పనులు చేపట్టాలని సూచించారు.పబ్లిక్ హెల్త్ కార్యనిర్వాహక ఇంజనీరు విజయ భాస్కర్ రెడ్డి, డి ఈ పబ్లిక్ హెల్త్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, రోడ్లు భవనాల ఇంజనీర్లు, తదితరులు సమీక్షలో పాల్గొన్నారు.

# మర్రికుంట చెరువు నీరు సజావుగా వెళ్లేందుకు చర్యలు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం)శుక్రవారం కలెక్టర్ మర్రికుంట చెరువు బండ్ ను సందర్శించి అక్కడ నుంచి నీటి ప్రవాహ మార్గాలను, పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు,అధికారులతో మాట్లాడి కాల్వ ప్రవహించే మార్గాన్ని పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా మర్రికుంట చెరువు నుంచి నీరు సజావుగా వెళ్లేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటి ప్రవాహానికి ఇబ్బంది లేకుండా కాలువ నిర్మాణం చేపట్టాలని సూచించారు. రానున్న రోజుల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతం చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.



మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంకు మేనేజర్ శివప్రసాద్, సాయి, ఇంజనీరింగ్ అధికారులు, స్థానికులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# విద్యార్థులు ఫిజిక్స్, కెమిస్ట్రీ లో పట్టు సాధించాలి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం)శుక్రవారం జిల్లా కేంద్రం మర్రికుంట లోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు పాఠ్యంశాలు సులువుగా నేర్చుకునేందుకు ఏర్పాటు చేసిన ఏఐ క్లాసెస్ ను పరిశీలించారు. విద్యార్థులకు వేర్వేరు లాగిన్ సౌకర్యం ఇవ్వాలని, కంప్యూటర్లు, ఇంటర్నెట్ సహా అన్ని రకాల సౌకర్యాలు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రిన్సిపాల్ కు సూచించారు.అనంతరం కలెక్టర్ ఇంటర్ విద్యార్థుల వీక్లీ పరీక్షల మార్కుల పట్టికను తెప్పించుకుని పరిశీలన చేశారు. విద్యార్థులు ఫిజిక్స్, కెమిస్ట్రీ విషయాల్లో బాగా వెనకబడి ఉన్నారని గుర్తించిన కలెక్టర్ అందుకు గల కారణాలపై ఆరా తీశారు. విద్యార్థులు సులభ పద్ధతిలో ఫిజిక్స్ కెమిస్ట్రీ నేర్చుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధ్యాపకులకు సూచించారు. విద్యార్థులు ఆయా విషయాల్లో మంచి ఫలితాలు సాధించేలా బోధన జరగాలని, మార్కులపై పర్యవేక్షించాలని సూచించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఒకసారి ఐఐటి హైదరాబాద్ టూర్ తీసుకువెళ్లాలని ప్రిన్సిపాల్ కు సూచించారు.ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులను కలిసిన కలెక్టర్ వారికి ఫిజిక్స్ లోని పలు అంశాలపై వారి సామర్థ్యాలను తెలుసుకునేందుకు ప్రశ్నలను అడిగారు. అనంతరం చురుగ్గా సమాధానాలు చెప్పిన విద్యార్థులకు నోటు పుస్తకాలను బహుమతిగా ఇచ్చారు. బట్టీ పట్టే విధానంలో కాకుండా ఫార్ములా ఆధారంగా విద్యార్థులు చదువు నేర్చుకునేలా ప్రోత్సహించాలని ఆధ్యాపకులకు సూచించారు.ప్రిన్సిపల్ సరస్వతి, అధ్యాపకులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# తూర్పు సత్రం చైర్మన్,సభ్యులతో ప్రమాణ స్వీకరణ మహెూత్సవంలో బాపట్ల ఎమ్మెల్యే

బాపట్ల( నిజం చెపుతాం )బాపట్ల పట్టణంలో పేరం గరుడాచలం నాయుడు గారి తూర్పు సత్రం చైర్మెన్ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించిన బాపట్ల బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు . అనంతరం తూర్పు సత్రం తరుపున విద్యార్థులకు స్కాలర్షిప్లు అందజేశారు.తూర్పు సత్రం కమిటీ ప్రమాణ స్వీకారం చేసిన సభ్యుల వివరాలు చైర్మన్ గుంటుపల్లి తులసి కుమారి,డి.శిరీష, ఆవుల వెంకటసుబ్బమ్మ, ఎన్ రమాదేవి, పులివర్తి కిరణ్, పంచాజ్ఞుల రుక్మిణి, దేవరకొండ చెన్నకేశవులు, శిఖరం శ్రీను, కే కిరణ్.ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేనా పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు, బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, బాపట్ల మండల పార్టీ



అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు,జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్, కర్లపాలెం జనసేన పార్టీ అధ్యక్షుడు,గొట్టిపాటి శ్రీకృష్ణ, జనసైనికులు అంజనేష్ మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రక్షణ చట్టం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**-మంత్రి వాసంశెట్టి సుభాష్**



తూర్పుగోదావరి జిల్లా (రాజమహేంద్రవరం) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో..సెప్టెంబర్ 12.. నిజం చెపుతాం న్యూస్....బీసీల రక్షణ చట్టం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి తమ ప్రభుత్వ%శీ% కట్టుబడి ఉందని, విష ప్రచారాలను చేయడంలో వైసీపీ విష వృక్షంగా తయారైందని రాష్ట్ర కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ ఎద్దేవా చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ప్రెస్ క్లబ్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలోని శెట్టి బలిజ సామాజికవర్గాన్ని ఓసిల్లో చేరుస్తున్నారంటూ వైసీపీ కోనసీమ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి చేస్తున్న దుష్ప్రచారాన్ని మంత్రి ఖండించారు. కులాల మధ్య చిచ్చు రేపుతూ జగ్గిరెడ్డి అవగాహన రాహిత్యంతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని మంత్రి సుభాష్ మండిపడ్డారు. వైసీపీ జిల్లా అధ్యకుడిగా ఉన్న వ్యక్తికి కనీస అవగాహన లేకుండా మాట్లాడడం శోచనీయమన్నారు. శెట్టి బలిజల గురించి మాట్లాడే నైతిక అర్హత వైసీపీ నాయకులకు లేదని సుభాష్ స్పష్టం చేశారు. బిసిల రక్షణకోసం ప్రత్యేక చట్టం తీసుకు రావాలన్న కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉందన్నారు. బీసీల రక్షణ చట్టంపై ఇప్పటికే పలుమార్లు బిసి మంత్రులు, శాసనసభ్యులతో సమావేశం నిర్వహించామన్నారు. స్థానిక సంస్థల్లో బిసిల రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిన వైసీపీ నేడు బీసీల పట్ల మొసలీ కన్నీరు కారుస్తోందన్నారు. బీసీలకు అగ్రతాంబూలం ఇచ్చిన పార్టీ తెలుగుదేశమని, బార్లు, వైన్ షాపుల్లో శెట్టిబలిజలకు 10% అవకాశం కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సూపర్ సిక్స్ బంపర్ హిట్ కావడంతో వైసీపీ నాయకులకు దిమ్మతిరిగి అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని దుయ్య బట్టారు. యూరియా పై కూడ రైతుల్లో అనవసరం భయాందోళనలు కల్పించి దుష్ప్రచారానికి వైసీపీ తెర తీసిందని మంత్రి సుభాష్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనదక్షత వల్ల రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా చేశారన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉందనడం పూర్తిగా అవాస్తవమన్నారు. కేవలం రైతులను భయాందోళనలకు గురిచేసి రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే వైసీపీ విష ప్రచారానికి తెరలేపిందని సుభాష్ వెల్లడించారు. జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఏటా సగటున 5 లక్షల టన్నుల యూరియా మాత్రమే రైతులకు అందించారని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ ఖరీఫ్ సీజన్లో 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులోకి తెచ్చామన్నారు.ఇప్పటికే ఆగస్టు నెలాఖరు నాటికి 5,69,712 టన్నులు, ఈ నెలలో మరో 94,482 టన్నులు సరఫరా చేశారని తెలిపారు. వాస్తవాలు తెలియకుండా వైసీపీ పేటీఎం బ్యాచ్ తప్పుడు కథనాలతో కృత్రిమ కొరతను సృష్టించడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. గత ఐదేళ్లలో వ్యవసాయ రంగాన్ని జగన్ రెడ్డి పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను అడ్డుకునేందుకే వైసీపీ తప్పుడు ప్రచారాలు, డ్రామాలకు తెరలేపింది, ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారన్నారు. రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో కలిపే విషయమై మంత్రి స్పందిస్తూ ప్రజాభిప్రాయాన్ని స్వీకరించి అధిష్టానానికి తీసుకెళ్తానన్నారు. బీసీల ఉన్నతి కోసం ప్రవేశపెట్టిన ఆదరణ పథకాన్ని గత వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, కూటమి ప్రభుత్వం ఆ పథకాన్ని తిరిగి రూ.1000 కోట్లతో పునరుద్ధరించామన్నారు. బీసీలను అన్ని రంగాల్లో రాజకీయంగా సామాజికంగా, ఆర్థికంగా అణగతొక్కి ఇప్పుడు మసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. అలాగే గత వైసిపి కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందని విమర్శించారు. డూప్లికేషన్ పేరుతో కార్మికులకు దక్కాల్సిన సంక్షేమ పథకాలు అందకుండా చేసిందన్నారు. కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అన్ని జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ డిస్పెన్సరీలు ఏర్పాటుకు కృషి చేస్తామని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కుడిపూడి సత్తిబాబు, కూటమిపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 15, 16 తేదీలలో బలభద్రపురం గ్రామంలో జరగబోయే క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లను చేయించుకోవాలని ప్రజలందరికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి.

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి సెప్టెంబర్ 12 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో సెప్టెంబర్ 15, 16 తేదీలలో గ్రామంలో జరగబోయే క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లను చేయించుకోవాలని ప్రజలందరికి శాసనసభ్యులు నల్లమల రామకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ బలభద్రపురం గ్రామంలోక్యాన్సర్ వ్యాధులు ఎక్కువగా ఉన్నాయని,ఎక్కువ మంది క్యాన్సర్ బారిన పడ్డారుఅనే విషయం ఉందొ అది గతంలో నేను శాసనసభలో ప్రస్తావించడం, అప్పుడు ప్రభుత్వం ఇక్కడ ఒక క్యాంపు కూడా కండక్ట్ చేయడం జరిగింది. ఒక తప్పుడు ప్రచారం నిర్వహించారు ఈ గ్రామంలో క్యాన్సర్ ఉంది అని బయటకు తెలిస్తే శాసనసభ వస్తుంది ఆ రోజు క్యాంపు కి రాకుండా గ్రామ ప్రజానీకానికి భయనీకాని వాతావరణం పరిస్థితుల్లో ఏ విధంగా దీనిపైన ముందుకు వెళ్లాలి అనేది ప్రభుత్వం ఆలోచన చేసింది ఈ లోపుగా మన చుట్టుపక్కల ఎవరైతే ప్రైవేట్ హాస్పిటల్ వారు ఉన్నారో వాళ్ళందరూ కూడా ఇక్కడ గ్రామంలో అత్యధికంగా ఉన్నారు మా దగ్గరికి వస్తున్నారని చెప్పడం జరిగింది. వాళ్లు కూడా చెప్పడం జరుగుతుంది అందువల్ల ఈ విషయాలన్నీ మీడియా ద్వారా తెలుసుకున్న తర్వాత నందమూరి తారక రామారావు అబ్బాయి హిందూపురం శాసనసభ్యులు బాలకృష్ణ వారందరూ నాతో మాట్లాడటం ఈ బలభద్రపురం గ్రామంలో తప్పనిసరిగా బసవతారకం క్యాన్సర్ని ఇన్స్టిట్యూట్ ద్వారా మనం సేవలందిందామని వారికి నిర్ణయం తీసుకోవడం దానికి సహకరిస్తామని మేము కూడా చెప్పడం స్క్రీనింగ్ రెండు రోజులు గాని,మూడు రోజులు గాని ఇక్కడ క్యాంపు నిర్వహించి మూడు నాలుగు నెలల పాటు స్క్రీనింగ్ టెస్ట్ అన్ని ఉచితంగా చేసి ఆ స్క్రీనింగ్ లో ఎవరికైనా క్యాన్సర్ పాజిటివ్ ఉందని తెలినట్లయితే వారికి ఆరోగ్యశ్రీ ద్వారా గాని, ఆరోగ్యశ్రీ సంబంధం లేకుండా ఉచితంగా గాని వైద్యం ఇవ్వడానికి బలభద్రపురం సచివాలయం-2 దగ్గర రెండు రోజులు పాటు క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. అన్ని గ్రామాల్లో ఉన్న వ్యక్తులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకునేలాగా సహకరించమని సవినయంగా కోరిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.ఈ కార్యక్రమంలో ఎంపీపీ, బిక్కవోలు మండలం ఎన్డీఏ నాయకులు, బలభద్రపురం గ్రామ ఎన్డీఏ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిస్వార్థ ప్రజా నాయకుడు ఓంకార్

**%-%ఎం సి పి ఐ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**




తొర్రూరు సెప్టెంబర్ 12(నిజం చెప్పుతాం)జీవిత చరమాంకం వరకు పీడిత ప్రజల పక్షాన పోరాడిన మద్ది కాయల ఓంకార్ నిస్వార్థ ప్రజా నాయకుడని ఎం సిపిఐ (యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పేర్కొన్నారు. ఎం సిపిఐ వ్యవస్థాపకుడు మద్దికాయల ఓంకార్ శతజయంతి సందర్భంగా ఎం సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ లోని తిరుమల గార్డెన్ లో 'తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం%-%ఓంకార్ పాత్ర 'అనే అంశంపై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అధ్యక్షత వహించగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు గొల్లపల్లి నాగయ్య, సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ సభ్యులు గుర్రం విజయ్ కుమార్ లతో కలిసి గాధగోని రవి కీలకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.వెట్టిచాకిరీని నిర్మూలించాలి, దున్నేవానిదే భూమి అనే నినాదాలతో ప్రజల ముందుకు వచ్చి ఆంధ్ర మహాసభలో 15 ఏళ్ల ఓంకార్ వలెంటీర్గా చేరి తరువాతి పోరాటంలో తుపాకీ చేతపట్టి నిజాం పాలనకు ఎదురొడ్డి పోరాడారన్నారు. 1972 నుంచి 83 వరకు మూడుసార్లు సీపీఎం నుంచి, 1985 నుంచి 1994 వరకు రెండుసార్లు ఎంసీపీఐ(యు) నుంచి మొత్తం ఐదుసార్లు (22 సంవత్సరాలు) నర్సంపేట ప్రజలు ఓంకార్ను ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారని గుర్తు చేశారు. సాగుభూమి, సాగునీరు, ఇళ్ల స్థలాల పంపిణీ, మిగులు భూముల పంపకం, తాగునీరు, నిరుద్యోగ సమస్య, కార్మికుల, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ ప్రజలచే అసెంబ్లీ టైగర్ గా మన్ననలందుకున్నారన్నారు.తెలంగాణ సాయుధ పోరాటాన్ని బీజేపీ హిందూ, ముస్లిం కొట్లాటగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందన్నారుఈ కుట్రలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఓంకార్ స్ఫూర్తితో పేద ప్రజల పక్షాన ఎం సిపిఐ నికార్సుగా నిలబడుతుందన్నారు.సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య మాట్లాడుతూ.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఓంకార్ పాత్ర కీలకమని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పతాక స్థాయికి తీసుకువెళ్లడంలో ఆయన ఎనలేని కృషి చేశాడన్నారు. అడవులపై ఆదివాసులకే హక్కులు ఉండాలని నినాదించాడని తెలిపారు. ఓంకార్ స్ఫూర్తితో కమ్యూనిస్టు ఉద్యమాలకు మద్దతుగా నిలవాలని కోరారు. సాయిధ పోరాటానికి సంబంధం లేని బిజెపి విమోచన పేరుతో ప్రజలను మభ్యపెడుతుందన్నారు. సదస్సు అనంతరం తొర్రూరు పట్టణంలో పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈసదస్సులో ఎంసిపిఐ నియోజకవర్గ ఇంచార్జ్ గుగులోత్ అరుణ్ నాయక్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పాయం చిన్న చంద్రన్న, న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గౌని ఐలయ్య, ఎం సి పి ఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, నాయకులు మంద రవి వనం సుధాకర్ కుంభం సుకన్య వాస్కుల మట్టయ్య వరికుప్పల వెంకన్న పెద్దార రమేష్ ఎన్ రెడ్డి హంసా రెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు నూకల ఉపేందర్ కన్నం వెంకన్న కుసుంబ బాబూరావు, నాగెల్లి కొమురయ్య, గుండబోయిన చంద్రయ్య, మైదం శెట్టి రమేష్, వంగల రాగసుధ, గడ్డం నాగార్జున , కర్ర రాజిరెడ్డి, సావిత్రి , అనిల్ కుమార్, పల్లె మురళి , అంగడి పుష్ప, సాగర్ రాజా సాహెబ్, బుచ్చి రామయ్య, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# చైల్డ్ రైట్స్ మరియు మసీదులు చర్చిలు, దేవాలయాలలో అవేర్నెస్ ప్రోగ్రాం




కాకినాడ, సెప్టెంబర్ 12 (నిజం ప్రతినిధి): శుక్రవారం కాకినాడ జిల్లా, చైల్డ్ రైట్స్ అడ్వకేసీ ఫౌండేషన్ వారి అధ్యర్యంలో , కాకినాడ జిల్లాలోని టెంపుల్స్, చర్చ్, మసీదులలో అవేర్నెస్ ప్రోగ్రాం ని డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ జె.విజయ, క్రాఫ్ట్ కోఆర్డినేటర్ బి. కుమారి గారు గ్లోబల్ ఇంటర్ ఫెయిత్ ప్లెడ్జ్ వీకెండ్ టు ఎండ్ చైల్డ్ మ్యారేజ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈనెల 12, 13, 14 తేదీలలో గ్లోబల్ ఇంటర్ ఫెయిత్ ప్లెడ్జ్ వీకెండ్ టు అండ్ చైల్డ్ మ్యారేజ్ కార్యక్రమాన్ని పురోహితులు, చర్చ్ పాస్టర్లు, తో ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుచున్నది. శుక్రవారం ఈ కార్యక్రమాన్ని కాకినాడ జిల్లాలోని రామారావు పేట శివాలయం లో ప్రధాన అర్చకులు మోగంటి నాగ సుందర మోహన్ శర్మ గారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని వాటిని ప్రోత్సహించబోమని తెలిపారు అదేవిధంగా జీవితంలోని ప్రతి దశకు దాని ఉద్దేశం ఉంటుందని భగవద్గీత మనకు బోధిస్తుంది. బాల్యం అనేది వివాహ వారాలకు కాదు సద్గుణాలను నేర్చుకోవడానికి మరియు పెంపొందించవడానికి సమయం. బాల్య వివాహం ధర్మం నిర్దేశించిన పవిత్ర జీవిత ప్రయాణాన్ని భంగపరుస్తుంది మరియు సమాజానికి హాని కలిగిస్తుంది మన పిల్లలు తమ విద్యను పూర్తిచేసి గౌరవంగా మరియు స్వేచ్ఛతో యుక్త వయసులోకి అడుగు పెట్టేలా చూసుకోవడం ద్వారా ధర్మాన్ని నిలబెట్టుకుందాం అని వారు హిందూ ధర్మ శాస్త్రం ప్రకారం వచ్చిన భక్తులందరికీ తెలియజేశారు. అదేవిధంగా చర్చ్ ఫాదర్ నెహెమ్యా గారు పిల్లలు ఒక దీవెన అని మరియు ప్రేమ మరియు రక్షణతో పెంచబడాలని బైబిల్ మనకు బోధిస్తుందని యేసు ఇలా అన్నాడు చిన్నపిల్లలను నా దగ్గరకు రానివ్వండి వారిని అడ్డుకోకండి ఎందుకంటే పరలోక రాజ్యం ఇలాంటి వారిదే (మత్తయి19:14) బాల్యవివాహం పిల్లల అమాయకత్వాన్ని విద్యను మరియు ఆరోగ్యాన్ని దోచుకుంటుంది క్రీస్తు ప్రేమ మరియు కరుణ అనుచరులుగా మనం అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడడానికి పిలవబడ్డాము పిల్లలను రక్షించడానికి చర్చిగా మనం ఐక్యంగా ఉందాం తద్వారా వారు విశ్వాసంలో మరియు జీవితంలో వర్ధిల్లుతారు అని బైబిలు ప్రకారము చెప్పడం జరిగినది. తదుపరి జిల్లా బాలల పరిరక్షణ విభాగం పి ఓ ఎన్ ఐ సి జె.విజయ మాట్లాడుతూఎక్కడైనా బాల్యవి వాహాలు జరుగుతున్న సమాచారం 1098 కి కాల్ చేయమని చెప్పటం జరిగింది. కార్యక్రమంలో మాగంటి నాగ సుందర్ మోహన్ శర్మ పూజారి, చర్చి ఫాదర్ నెహెమ్యా, జె. విజయ పి ఓ ఎన్ ఐ సి, జిల్లా చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ (క్రాఫ్) కోఆర్డినేటర్ బి. కుమారి, చిన్ని బాబు సోషల్ వర్కర్, దుర్గా రాణి కౌన్సిలర్, దుర్గ భవాని కేస్ వర్కర్, మాతాధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# బలభద్రపుర%శీ%లో "ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణముల నిర్ధారణ శిబిరము" ను ప్రారంభించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి.



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి సెప్టెంబర్ 12తూర్పుగోదావరి జిల్లాబిక్కవోలు మండలం బలభద్రపురం సబ్బెళ్ళ బుల్లియ్య రెడ్డి జడ్పీ హైస్కూల్ లో "ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణముల నిర్ధారణ శిబిరము"ను అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారుఈ సందర్భంగా అనపర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ..ఇవాళ సమగ్ర శిక్షలో భాగంగా సమగ్ర శిక్ష అభియాన్ విద్యా విభాగం ఏదైతే దివ్యాంగులకు సంబంధించిన ప్రత్యేక అవసరాలు పిల్లలకి ఏర్పాటు చేసిన ఏదైతే ఇవాళ మెడికల్ క్యాంపులో పాల్గొంటున్న చిన్నారులకి నా శుభాశీస్సులు ఇది ఒక విధంగా బాధాకరమైన వ్యవహారం కానీ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు విధివంచితులైన ఈ దివ్యాంగులకు ప్రభుత్వం తరఫు నుంచి సహకారం అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకోవడం జరుగుతుందని,ఈ సర్వ శిక్ష అభియాన్ అనేది ఇప్పుడు ప్రస్తుతం సమగ్ర శిక్ష అభియాన్ ను ఈ సర్వ శిక్ష అభియాన్ ని వాజ్పేయి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు గాని ఏర్పాటు చేయటం జరిగిందని,ఈ సమగ్ర శిక్ష అభియాన్ విద్యా విధానం ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకి మనం రకరకాల కార్యక్రమాల్ని తీసుకోవడం జరిగిందని,ప్రభుత్వాలు ఎంత మద్దతు తెలియజేసిన నైతికంగా సమాజంలో మద్దతు తెలియజేసిన ఈ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు వారు ఇబ్బంది పడడమే కాకుండా,వారి సంరక్షకులు తల్లిదండ్రులుగాని,వారి సంరక్షణగాని వారందరూకూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారని, ముఖ్యంగా ఇలాంటి మానసిక ఎదుగుదల లేని పరిస్థితుల్లో ఉన్న పిల్లలకోసం ఇద్దరూ పేరెంట్స్ ఉంటే ఒకళ్ళయినా వారితో ప్రతిరోజు ఉండాల్సిన అవసరం వుంటుంది.అటువంటి వారికి జీవితాంతం సహకారం అందించాలని, మరో పక్కన అదే కుటుంబంలో ఇద్దరు ముగ్గురు పిల్లలు ఉంటే తల్లిదండ్రులు ఊహించుకోలేని ఇటువంటి పరిస్థితుల్లో వారికి ప్రభుత్వం తరఫునుంచి సహకారం అందివ్వాలి ప్రభుత్వం తరఫునుంచి అన్ని విధాల ఆదుకోవాలి అనే ఉద్దేశంతో ఇవాళ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమాలను తీసుకోవడం జరిగిందని.వారికి ఎంతో కొంత సహకారం ప్రభుత్వం నుంచి సహకారం కనీసం స్థాయిలో ఉండాలని. తద్వారావారికి ఎంతో కొంత సహకారం అందివ్వాలని ఒక ఆలోచనతోనే కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందని. అదేవిధంగా ఇప్పుడు పీడీ చెప్పడం జరిగిందని తూర్పుగోదావరి జిల్లాలో 2,987 మంది పిల్లలకు గుర్తించడం జరిగిందని,వాస్తవానికి ఈ సంఖ్య ఇంకా ఉంటుందని,కొద్దిగా ఆర్థికంగా సంపన్నమైన కుటుంబాలు వారు వారి ప్రభుత్వంపైన ఆధారపడకుండా వారి కార్యక్రమాలు వారు నిర్వహించుకుంటూ వారి పిల్లల వారి సాగుతూ ముందుకు వెళ్తా ఉంటారని అటువంటి పరిస్థితుల్లో కొంతమంది దగ్గరికి రావడం జరుగుతుంది.ఈ విభిన్న ప్రతిభావంతులు అత్యంత ప్రతిభ కనబరిచే పరిస్థితిని కూడా మనం చూసాం ఇప్పుడే మన నియోజకవర్గంలో ఒక అబ్బాయి సత్యంశెట్టి మణికంత డిఎస్సీ క్వాలిఫై అవ్వడం అనేది నిజంగా అభినందనలు, అటువంటి వ్యక్తిని తయారు చేసిన వారు ఎవరైతే ఉన్నారో వారిని కూడా మనం హృదయపూర్వకంగా అభినందించాల్సిన అవసరం ఉందని,వారు పట్టు వదలకుండా వారికి దివ్యాంగులు అనే మాటనే మర్చిపోయెలా వారు విజయం సాధించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ఎంపీపీ, బిక్కవోలు మండలం ఎన్డీఏ నాయకులు, బలభద్రపురం గ్రామ ఎన్డీఏ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడాకారునికి తీవ్ర గాయాలు



కొత్తగూడ మండల రిపోర్టర్ సెప్టెంబర్ 12(నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం ఏకలవ్య మోడల్ స్కూల్లో రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొన్న బి. చరణ్ (16) దురదృష్టవశాత్తు తీవ్ర గాయాలు పొందాడు. నిన్న రాత్రి సుమారుగా 8%-%9 గంటల సమయంలో రెస్లింగ్ పోటీల్లో పాల్గొంటూ ఆయన కుడి చేయి విరిగింది.సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది పైలెట్ గోవర్ధన్, ఈఎంటి రాంబాబు సంఘటన స్థలానికి చేరుకొని, చరణ్ను ప్రథమ చికిత్స అనంతరం సమీప హాస్పిటల్కు తరలించారు.చరణ్ రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన విద్యార్థి అని తెలిసింది.

# బిట్ కాయిన్ ట్రేడింగ్ పేరుతో సైబర్ మోసం, కేసు నమోదు

**- మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**

మహబూబాబాద్,క్రైమ్ రిపోర్టర్,సెప్టెంబర్,12 (నిజం న్యూస్)సైబర్ నేరగాళ్లు రకరకాల పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, తాజాగా మహబూబాబాద్ పట్టణంలో ఒక బాధితుని మొబైల్ కు వాట్సప్ ద్వారా షాది.కామ్ అని మెసేజ్ చేసి మీ డిటైల్స్ కావాలని అడిగినారు, బాధితునికి వివాహమైనదని వారికి తెలిపి వాళ్ళు అడిగిన వివరాలు ఏమి ఇవ్వకుండా ఉన్నాడు, కొన్ని రోజుల తర్వాత అదే వాట్సప్ నెంబర్ నుండి బిట్ కాయిన్ ట్రేడింగ్ గురించి చెప్పి ఇందులో ఇన్వెస్ట్ చేస్తే ఎక్కువ మొత్తంలో డబ్బులు వస్తాయి అని చెప్పి ఒక లింక్ పంపగా అట్టి లింక్ ద్వారా బిట్ కాయిన్ ట్రేడింగ్ యాప్ డౌన్లోడ్ చేసుకున్నాడు, ఆ తర్వాత వాళ్ళు చెప్పిన విధంగా మొదటగా యాభై వేల రూపాయలు, ఆ తర్వాత ఐదు లక్షల రూపాయలు పంపించగా వాళ్ళు బాధితుని వాలెట్ లో పది లక్షల రూపాయలు ఉన్నట్టు చూపించి నమ్మపలికారు, ఇది నిజమనుకొని నమ్మి పలు దఫాలుగా వాళ్ళు చెప్పినట్లుగా వివిధ అకౌంట్ నంబర్లకు మొత్తం 32,53,447/- రూపాయలు పంపించినాడనీ తర్వాత ఎలాంటి నగదు బాధితుని అకౌంట్లో జమ కాలేదని అట్టి లావాదేవీలు జరిగిన తర్వాత కూడా డబ్బులు జమ చేయకుండా ఇంకా డబ్బులు అడుగుతుండటంతో తాను సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయానని గ్రహించి వెంటనే స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ కి వచ్చి బాధితుడు ఇచ్చిన పిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలియపరచినారు.

# చర్ల సిహెచ్. సి లో..మహిళలకు మంచి రోజులు.. గైనకాలజీ స్పెషలిస్ట్ నియామకం.. డాక్టర్. శ్రావణి






చర్ల సెప్టెంబర్12( నిజ చెపుతాం) చర్ల ప్రభుత్వ ఆసుపత్రి లో గర్భిణీ లకు ప్రత్యేకంగా గైనకాలజీ స్పెషలిస్టును. డిసిహె చ్.ఎస్.. డా. రవి బాబు సారవతో శుక్రవారం డా. శ్రావణి విధుల్లో చేరినట్లు డాక్టర్ బి సాయి వర్ధన్ తెలిపారు. చర్లలో గర్భిణీలు గైనకాలజిస్ట్ లేకపోవడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఏర్పడింది. దీంతో జిల్లా అధికారి డాక్టర్ రవిబాబు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్లకు గైనకాలజిస్ట్ ను నియమించడం పట్ల మండల ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం జిల్లాలోనే అత్యధిక వేతనం ఇచ్చి చర్ల ప్రభుత్వ వైద్యశాల లో నియమించడం పట్ల వైద్యాధికారి డాక్టర్ రవిబాబు ను. చర్ల వైద్యాధికారి డాక్టర్ బి సాయి వర్ధన్ పలువురు అభినందించారు డాక్టర్ రవిబాబు తెలిపారు. ఆసుపత్రిలో డైట్ సర్వీస్ డయాలసిస్. శానిటేషన్. ఆపరేషన్ థియేటర్ సేవలను ప్రజలు సద్వినియోగపరచుకోవాలని గైన్ కాలేజీ స్పెషలిస్ట్ డాక్టర్ శ్రావణి కోరారు.

# బయో బాదుడు.. రైతులకు శఠగోపం








**- అడగకున్నా అంటగడుతున్న వైనం**
**- పెరుగుతున్న సాగు వ్యయం**
**-చోద్యం చూస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు**

చర్ల, సెప్టెంబర్ 12, నిజం చెబుతాం:చర్ల మండలంలో బయో బాదుడు ఊపందుకుంది.ప్రభుత్వ అనుమతులు లేనప్పటికీ బయో ఉత్పత్తుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.రసాయనిక ఎరువుల స్థానంలో చర్ల మండలంలోని కొందరు ఎరువుల షాపుల యజమానులు బయో ఎరువులు, పురుగు మందులను రైతులకు అంటగట్టి వారిని నిలువునా దగా చేస్తున్నారు. రసాయనిక పురుగుమందుల కంటే బయో ఉత్పత్తుల అమ్మకం ద్వారా అధిక లాభం ఉండబట్టి కొందరు స్థానిక ఎరువుల వ్యాపారులు ఈ మెగా మోసానికి పాల్పడుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు బయో ఉత్పత్తులను విక్రయించవద్దని హెచ్చరించినా పెడచెవిన పెట్టి విచ్చలవిడిగా అమ్మకాలు కొనసాగిస్తున్నారు. కొందరు వ్యాపారులు వ్యవసాయ శాఖ అధికారుల ఆదేశాలను బేఖాతరు చేసి లక్షల రూపాయల బయో క్రిమిసంహారక మందులను దిగుమతి చేసుకున్నారని అధికారులకు తెలిసినా వారు ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తున్నారు. తనిఖీలు చేసి స్టాక్ ను సీజ్ చేయవలసి ఉండగా అలాంటి చర్యలేమీ లేకుండా చోద్యం చూడటం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మండల కేంద్రంలోని కొన్ని ఎరువుల దుకాణాలతో పాటు చింతకుంట, గొంపల్లి, ముసిలేరు, ఆర్ కొత్తగూడెం, తేగడ, అంజనాపురం, చర్ల, గ్రామాలలో బయో పురుగు మందులు ఇష్టారీతిన అమ్మకాలు సాగిస్తున్నారని సమాచారం. ఉదాహరణకు క్రిమిసంహారక మందు అయిన కొరాజెన్ కు బదులుగా పేరు చివర్లో జెన్ కలిసి వచ్చేలా అదే తరహాలో ప్యాకింగ్ ఉన్న బయో మందును రైతులకు విక్రయిస్తున్నారు. బయో మందులు వాడి ఫలితం లేకపోవడంతో రైతులు మళ్లీ రసాయనిక ఎరువులను కొనుక్కొని పిచికారి చేస్తున్నారు. దీనివల్ల సాగు వ్యయం రెండింతలు అవుతుందని వారు వాపోతున్నారు. పురుగు మందులతో పాటు బయో డీఏపీ అమ్మకాలు కూడా జోరుగా సాగుతున్నాయి. మండలంలో ఎరువుల కొరత ఉన్నందున దీనిని అవకాశంగా చేసుకున్న వ్యాపారులు బయో డి ఏ పి ని ఇళ్ల వద్ద స్టాక్ ఉంచి విక్రయిస్తున్నారని తెలుస్తోంది.

**అధికారులు వద్దన్నా ఆగని అమ్మకాలు ...**

ఆగస్టు 22వ తారీకున భద్రాచలం డివిజన్ వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు సుధాకర్ చర్ల మండలంలోని ఎరువులు, పురుగుమందుల సమావేశం నిర్వహించి అనుమతులు లేని బయో ఉత్పత్తులను విక్రయిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఏ డి ఏ మాటలను పెడచెవిన పెట్టిన కొందరు వ్యాపారులు ధనార్జనే లక్ష్యంగా బయో పురుగు మందులను విక్రయిస్తూ రైతుల నెత్తిన శఠగోపం పెడుతున్నారు. మండల స్థాయి వ్యవసాయ అధికారులకు ఈ విషయం తెలిసినప్పటికీ అటువైపు తొంగి చూడడం లేదంటే భారీగానే ముడుపులు ముట్టాయని స్థానిక రైతులు చర్చించుకుంటున్నారు. రైతులు ఏమైపోతే మాకెందుకు మాకు అందేవి అందాయి కదా అన్నట్లుగా వ్యవసాయ అధికారుల తీరు ఉన్నదని రైతులు మండిపడుతున్నారు.

# సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమం.

పాలేరు, సెప్టెంబర్ 12 ( నిజం చెపుతాం న్యూస్ సెప్టెంబర్ 17న కేంద్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిజాం కు వ్యతిరేకంగా పోరాటాలు చేసి, నిజాం నిరంకుశ రజాకార్ల చేతుల్లో ప్రాణాలు అర్పించిన అనేకమంది యోధుల స్మారక స్తూపాలను సందర్శించే కార్యక్రమంలో భాగంగా,ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో సుబ్లేడ్ గ్రామంలో నిజాం పాలన కు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఇమ్రోజ్ పత్రిక ద్వారా నిజాం పాలనను వ్యతిరేకంగా వార్తలు రాస్తూ తెలంగాణ ప్రజలను చైతన్య పరిచిన షోయబుల్లా ఖాన్ జన్మస్థలమైనటువంటి సుబ్లేడ్ గ్రామంలో వారి విగ్రహానికి నివాళులు అర్పించే కార్యక్రమం. విలేకరుల సమావేశం ఖమ్మం కోణార్క్ హొటల్ నందు కలదు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు జమలాపురం కేశవరావు విగ్రహానికి నివాళులు అర్పించే కార్యక్రమం కలదు. ఈ కార్యక్రమాలకు రాష్ట్రం నుంచి ముఖ్య అతిథిగా తెలంగాణ విమోచన దినోత్సవ రాష్ట్ర కన్వీనర్ ఎమ్మెల్సీ అంజి రెడ్డి , జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు , మరియు స్వాతంత్ర సమరయోధులు, గ్రామ ప్రజలు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,మండల నాయకులు పాల్గొంటారు. కావున భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు కార్యకర్తలు అందరూ తప్పకుండా హాజరు కాగలరని విజ్ఞప్తి.స్థలం :- సుబ్లేడు గ్రామంతిరుమలాయపాలెంమండలం, సమయం ఉదయం 10 గంటలకు.తెలంగాణ విమోచన దినోత్సవ జిల్లా కన్వీనర్ నున్నా రవికుమార్(పాలేరు బీజేపీ అసెంబ్లీ కంటెస్టెడ్ అభ్యర్థి )సూచన :- రాష్ట్ర, జిల్లా నాయకులు,మండల అధ్యక్షులు,మండల నాయకులు ఉ దయం 9 గంటలకి పాలేరు చేరుకోవలెను,అక్కడ వారికి స్వాగతం పలికి పాలేరు నుంచి నరసింహుల గూడెం రోడ్డు మీదుగా సుబ్లేడు చేరుకుంటాము.

ధన్యవాదములు.

# బాల్య వివాహాలు అన్ని దేవాలయాల్లో నిషేధించాలని ప్రపంచవ్యాప్త ప్రతిజ్ఞ

**- బాల్య వివాహాలు అన్ని దేవాలయాల్లోయాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన కొరకై ప్రపంచవ్యాప్తంగా చేపడుతున్న బాల్యవివాహాల నిర్మూలన కార్యక్రమం పెద్దమ్మ తల్లి టెంపుల్ పాల్వంచనందు అధికారులు మరియు పూజారుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉ ద్దేశించి దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ చేతుల మీదుగా రూపొందించిన హెచ్చరిక బోర్డ్ ఆలయ ప్రాంగణంలో అందరికీ కనిపించేలాగా పెట్టడం జరిగింది. బాల్యవివాహాలను రూపుమాపడానికి ప్రభుత్వంతో కలిసి నిరంతరం పనిచేస్తున్న ఎయిడ్ సంస్థ 12, 13, 14 తారీకులలో అన్ని దేవాలయాలు చర్చిలు, మసీదులలో బాల్యవివాహాల మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆలయాల ప్రాంగణంలో గాని మరే ఇతర ప్రదేశంలో గానీ బాల్యవివాహాలు నిర్వహించరాదని పురోహితులకు ఆలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా బాల్యవివాహాలు నిర్వహించిన యెడల బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం లక్ష రూపాయల జరిమానా రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుందని,ఎవరైనా బాల్యవివాహాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా డైల్ 100 కు ఫోన్ చేసి తెలపాల జిల్లాలో బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలించడానికి నిరంతరం అవగాహన కార్యక్రమాలు బాల్యవివాహాల నిర్మూలనకై ప్రతిజ్ఞ లు చేపిస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని,బాల్ వివాహముక్తుభారత్ నినాదంతో 2030 కల్లా బాల్యవివాహాలను లేని భారతదేశంలో చూడడమే లక్ష్యం. ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్, మండల సోషల్ మొబలైజర్స్ జ్యోతి, మౌనిక, మాన్సింగ్, మోహన్ మరియు ఆలయ సిబ్బంది పూజారులు పాల్గొన్నారు.నిషేధించాలని ప్రపంచవ్యాప్త ప్రతిజ్ఞ

# నేలకొండపల్లి లో వేగంగా సెంట్రల్ లైటింగ్ పనులు..

**- మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో పనులు పార్రంభం..**



పాలేరు, సెప్టెంబర్ 12 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి పట్టణ ప్రజల కల నెరవేరింది.గత కొంతకాలంగా సెంట్రల్ లైటింగ్ కోసం ఎదురు చూస్తున్న వారి కళ్ళలో రెవిన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆనందం నింపారు.ఇటీవల కూసుమంచి లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ ఛైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవింద రావు మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి ఆయన దృష్టికి సెంట్రల్ లైటింగ్ విషయం తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి వెంటనే పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు పనులు ప్రారంభించారు. సెంట్రల్ లైటింగ్ పనులను మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ మార్కెట్ ఛైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు పరిశీలించారు. అతి కొద్ది రోజులలోనే సెంట్రల్ లైటింగ్ తో నేలకొండపల్లి పట్టణం వెలుగులు విరజిమ్మతుందని తెలుసుకొని స్థానిక ప్రజలు, రాజకీయ ప్రముఖులు, ప్రజలు తదితరులు ఆనందం వ్యక్తపరిచారు.

# విద్యార్థుల కడుపు నింపే కార్మికులను పస్తులుంచటం సరైనది కాదు....!

**- కార్మికులకు రావలసిన పది నెలల పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి......**
**సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్....!**



భద్రాచలం సెప్టెంబర్ 12(నిజం చెపుతాంన్యూస్) భద్రాది కొత్తగూడెం జిల్లా:గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లో విద్యను అభ్యసించే విద్యార్థిని విద్యార్థుల కడుపు నింపే ఔట్సోర్సింగ్ కార్మికుల పై అధికారులు వివక్షత చూపుతూ 10 నెలలుగా వేతనాలు ఇవ్వకుండా కార్మికుల కుటుంబాలను పస్తులు ఉ ంచటం సరైనది కాదని పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని అంతేకాకుండా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన నిర్వాదిక సమ్మెను ఏజే రమేష్ ప్రారంభించారు ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షతన జరిగిన సభలో ఏజే రమేష్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో నూతనంగా విడుదల చేసిన క్యాటరింగ్ జీవోని వెంటనే రద్దు చేయాలని కార్మిక చట్టం ప్రకారం ప్రతి కార్మికుడికి 15,600 కనీస వేతనాన్ని అమలు చేయాలని ఏజే రమేష్ డిమాండ్ చేశారు. అంతేకాకుండా కార్మికులకు డ్రెస్ కోడ్ యూనిఫామ్ ఈఎస్ఐ ఈపీఎఫ్ ప్రమాద బీమా సదుపాయాలను సైతం కల్పిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులు ఇచ్చిన మాటను విస్మరించిందని వెంటనే వాటిని అమలు చేయాలని కోరారు. ఔట్సోర్సింగ్ లో పనిచేసే కార్మికుడు మృతి చెందితే తన కుటుంబం మొత్తం వీధిన పడుతుందని అటువంటి పరిస్థితి రాకుండా వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వ నిర్వర్తించేంతవరకు సమ్మెను విరమించేది లేదని ఏజే రమేష్ స్పష్టం చేశారు. తాము చేస్తున్న సమ్మె వల్ల విద్యార్థులకు కొంతమేర అసౌకర్యం కలిగే మాట వస్సమేనని అయినప్పటికీ గతి లేని పరిస్థితులలో నిర్వాదిక సమ్మెకు దిగాల్సి వచ్చిందని అన్నారు. గడిచిన 10 నెలలుగా ఐటిడిఏ అధికారుల నుండి జిల్లా కలెక్టర్ వరకు విన్నపాలు వినతులు అందించామని ప్రజా ప్రతినిధులకు కలిసి తమ గోడును వెల్లబోసుకుందామని ఇటీవలే నూతనంగా బాధ్యతలు చేపట్టిన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సైతం కలిసి చర్చలు జరిపిన ఫలితం లేదని ఏజే రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో ఆ శాఖ మంత్రి సైతం నిస్సాహితను ప్రకటించిన నేపథ్యంలో తప్పని పరిస్థితులలో కార్మికులు నిర్వాదిక సమ్మెకు దిగారని కచ్చితంగా ప్రభుత్వం కార్మికుల బాధలను అర్థం చేసుకొని వారి న్యాయమైన కోరికలను తీర్చాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మొదటిరోజు సమ్మె శిబిరంలో డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ హీరోలాల్ డైలీ వేజ్ నాయకులు వి రామారావు కె కుమారి కే సుబ్బయ్య నాగమణి చిన్నక్క విజయలక్ష్మి ఎం మోహన్ ఎన్ కె లక్ష్మి నాగమణి తదితరులు పాల్గొనగా ఈ సమ్మె శిబిరానికి సిఐటియు నాయకులు గడ్డం స్వామి కొలగని రమేష్ పారిల్లి సంతోష్ కుమార్ తమ సంఘీభావాన్ని తెలిపారు.

# పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇంటికి పెద్ద కొడుకు అయ్యావు.

**- రైతన్న భూ సమస్యల ద్వారా బాధపడకూడదు అనే కోణంతో భూభారతి తెచ్చి భూ రక్షకుడు అయ్యావు.**




పాలేరు, సెప్టెంబర్ 12 ( నిజం చెపుతాం న్యూస్ )నిరుద్యోగులకు అండగా సర్వేయర్ జీపీఓ వ్యవస్థను తెచ్చి పల్లెల్లో వెలుగులు నింపిన ధీరుడు. పాలేరు నియోజకవర్గానికి పెద్ద పాలేరుగా పరిపాలిస్తున్న మన అన్న శ్రీనన్న. గత ప్రభుత్వం10 సంవత్సరాలలో చేయలేని పని కేవలము 18 నెలల్లోనే చెప్పడమే కాదు చేసి చూపించిన మగధీరుడు.పాలేరు నియోజకవర్గానికి నాడు నేడు ఎప్పటికి మన శీనన్న అడ్డా. రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేసి పాలేరు నియోజకవర్గానికి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే మన శీనన్న లక్ష్యం.

# సెప్టెంబర్ 14న భద్రాద్రి జిల్లాలో జరిగే బెంచ్ ప్రెస్ పోటీలను విజయవంతం చేయండి

**- పవర్ లిఫ్టింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి.**



భద్రాచలం సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం సెప్టెంబర్ 14వ తేదీన కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్ లో పవర్ హౌస్ జిమ్ నిర్వాహకులు షమిఉద్దీన్ ఆధ్వర్యంలో మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగే జిల్లాస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలను విజయవంతం చేయాలని జిల్లాలోని అన్ని జిమ్ సెంటర్లకు చెందిన కోచ్ లకు మరియు జిమ్ అధినేతలకు క్రీడాకారులకు ఈ పోటీలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా జిల్లా అసోసియేషన్ తరపున తెలియజేస్తున్నాం.ఈ పోటీలో పాల్గొని బహుమతులు సాధించిన క్రీడాకారులకు సర్టిఫికెట్ మరియు మెమొంటాలుఅందజేయబడతాయి.ఈ పోటీలో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి ఉదయం టిఫిన్ మరియు మధ్యాహ్నం ఉచిత భోజన సదుపాయము కలదు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే పవర్ లిఫ్టింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి 9966588688 నెంబర్ ను సంప్రదించగలరు

# ఎమ్మెల్యే తెల్లం కాంగ్రెస్ పార్టీలో చేరి పదవి పోతుందని భయంతో బిఆర్ఎస్ పార్టీ అని చెప్పడం సిగ్గుచేటు రావుపల్లి..మానే



భద్రాచలం సెప్టెంబర్ 12 నిజం చెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం రద్దు కాలేదు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోలేదు, కానీ పొదెం వీరయ్య తో కలిసి నడుస్తా అంటే అర్థం ఏమిటో ప్రజలకు కూడా తెలియడం లేదు.బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ వద్దకు ఎమ్మెల్యేను సాధార%శీ%గా ఆహ్వానిస్తున్నాం.బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలుగా మేమే క్యాంప్ ఆఫీస్ కి వస్తాం... మీరే ఆహ్వానించండి.తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యే వైఖరిపై బిఆర్ఎస్ సీనియర్ నేతలు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ.నియోజకవర్గంలోని బారాసా కార్యకర్తల కష్టం మీద కారు గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యే వెంకట్రావు పార్టీ మారి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాట వాస్తవం అని పార్లమెంటు ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన బలరాం నాయక్ గెలుపు కొరకు ప్రచారం చేసినది వాస్తవం కాదా. జూబ్లీహిల్స్ ముఖ్యమంత్రి, ఇంట్లో రేవంత్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న మాట వాస్తవం కదా. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో కాంగ్రెస్ నేతల ఫ్లెక్సీలు బ్యానర్లు ముద్రించి వేపించింది వాస్తవం కాదా, అన్ని మరిచిపోయి పదవి పోతుంది అని భయంతో నేను టిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నాను కాంగ్రెస్ పార్టీలో చేరలేదు ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రి కలిశాను అని చెప్పటం ఆశ్చర్యకరంగా ఉందని. కాంగ్రెస్ పార్టీలో చేరలేదు కానీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పోదేం వీరయ్య,తో కలిసి నడుస్తా అంటే ఏమిటో మిరే చెప్పాలని అన్నారు భారాస నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానే రామకృష్ణలు అన్నారు.ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు నిజంగా బిఆర్ఎస్ పార్టీలో కొనసాగితే అంబేద్కర్ సెంటర్ వద్ద ఆఫీస్ కి సాధారంగా స్వాగతం చెబుతామని రావాలని విజ్ఞప్తి చేశారు.. లేకపోతే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్దకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు వస్తారని మీరైనా సాధారణంగా ఆహ్వానించి బిఆర్ఎస్ కండువా కప్పుకోవాలని కోరారు.ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్,కోలారాజు, బత్తుల నరసింహులు, సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు, రావూరి రవి కిరణ్ కొలిపాక శివ, గోసుల వెంకట శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం



న్యూఢిల్లీ: భారత ఉపరాష్ట్రపతి(ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్ తో అధ్యక్షురాలు ద్రౌపది ముర్ముప్రమాణ స్వీకారం చేయించారు. భారతదేశంలో రెండవ అత్యున్నత రాజ్యాంగ అధికారి అయిన దేశ ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ బాధ్యతలు స్వీకరించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మాజీ ఉపాధ్యక్షుడు జగదీప్ ధన్ ఖడ్(సహా భారత దేశ ప్రముఖులు హాజరయ్యారు. తన పదవికి రాజీనామా చేసిన తర్వాత ఆయన తొలిసారిగా బహిరంగంగా కనిపించారు.మంగళవారం జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్(452 ఓట్లతో భారతదేశ 15వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ప్రతిపక్ష అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి. సుదర్శన్ రెడ్డి 300 ఓట్లతో విజయం సాధించారు. ఎన్డీఏకు 427 మంది ఎంపీల మద్దతు కాగితంపై ఉన్నప్పటికీ, వైఎస్ఆర్సీపీకి చెందిన 11 మంది ఎంపీలు కూడా రాధాకృష్ణన్‌కు ఓటు వేశారు. ఆసక్తికరంగా, ఎన్డీఏ అభ్యర్థికి అదనంగా 14 ఓట్లు పోలయ్యాయి, ఇది ప్రతిపక్ష శ్రేణుల నుండి క్రాస్ ఓటింగ్ జరిగిందనే ఊహాగానాలకు ఆజ్యం పోసింది. ఫలితాల ప్రకటన తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సీపీ రాధాకృష్ణన్‌ను అభినందించారు. కొత్తగా ఎన్నికైన ఉపరాష్ట్రపతి భారతదేశ రాజ్యాంగ విలువలను బలోపేతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఉపరాష్ట్రపతి ప్రమాణస్వీకారంలో ప్రధాని, కేంద్రమంత్రులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, పలు రాష్ట్రాల గవర్నర్లు, సీఎంలు హాజరయ్యారు. సీపీ రాధాకృష్ణన్ పూర్తిపేరు చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్. 1957 అక్టోబర్ 20న తమిళనాడు తిరుప్పూర్ లో రాధాకృష్ణన్ జన్మించారు. 1998,1999లో కోయంబత్తూరు ఎంపీగా గెలిచారు. 2004-2007 మధ్య తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన రాధాకృష్ణన్ తమిళనాడులో 93 రోజుల పాటు 19 వేల కిలో మీటర్ల రథయాత్ర నిర్వహించారు. రాధాకృష్ణన్ ఝార ండ్, తెలంగాణ, మహారాష్ట్ర గవర్నర్ గా పనిచేశారు. తమిళనాడు మోదీగా సి.పి రాధాకృష్ణన్ కు బీజేపీ పేరుంది. తమిళనాడు నుంచి ఉపరాష్ట్రపతి పీఠం అధిష్టించిన మూడో వ్యక్తి రాధాకృష్ణన్. గతంలో తమిళనాడు నుంచి సర్వేపల్లి రాధాకృష్ణన్, ఆర్.వెంకటరామన్, ఉపరాష్ట్రపతిగా పనిచేశారు.

# ప్రజా ప్రతినిధులకు రెండు పెన్షన్లు..

**- ప్రజా ప్రతినిధులకు రెండు పెన్షన్లు..తెలంగాణలో పదవి విరమణ పొందిన ఉద్యోగులకు అటు పెన్షన్లు ఇటు జిపిఎఫ్ నిలిపివేత బాధాకరం.**

**- ఈ మనోవేదనతో రాష్ట్రవ్యాప్తంగా 15 మంది ఆత్మహత్య.**

**- ఇదెక్కడి పాలనా ? దేశంలో ఎక్కడా లేదు.**

**- తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య.**



పాలేరు, సెప్టెంబర్ 12 ( నిజం చెపుతాం న్యూస్ )శుక్రవారం నాడు కుక్క సత్యం అధ్యక్షతన ఎన్ఎస్పి క్వార్టర్స్ లో తెలంగాణ ఉద్యమకారుల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది . ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య పాల్గొని మాట్లాడుతూ, తమ జీవితంలోవిలువైనసమయాన్నిఉద్యోగరీత్యా ప్రభుత్వానికి ప్రజలకు సేవ చేసేందుకునియోగించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పదవీ విరమణ చేసిన ఉద్యోగులు నేడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవటంతో పాటు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్న ప్రస్తుత ప్రభుత్వం ఏమాత్రం చలించడం లేదని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య ఆవేదన వ్యక్తం చేస్తూ. ఈ ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలుగా అభివర్ణించారు. తమ జీవిత చరమాంకంలో భవిష్యత్తు అవసరాల దృష్ట్యా తమ వేతనల నుండి దాచుకున్న జిపిఎఫ్ సొమ్మును కానీ, పెన్షన్ సొమ్మును గానీ గత మూడు సంవత్సరాలుగా తెలంగాణ పాలకులు ఇవ్వడం లేదని బత్తుల సోమయ్య మండిపడ్డారు. రకరకాల అవసరాల నిమిత్తం ఉద్యోగ ప్రస్థానంలో తీసుకున్న వివిధ రుణాలకు సంబంధించిన డబ్బులు ప్రస్తుతం ఈఎంఐ రూపంలో చెల్లింపులు జరుగుతున్నాయి. ఈ విధమైన పరిస్థితుల నేపథ్యంలో అటు జిపిఎఫ్ ఇటు పెన్షన్లు రాక పదవీ విరమణ చెందిన ఉద్యోగులు ఇంటి నిర్మాణాల కోసం తీసుకున్న బ్యాంకు రుణాలు, వ్యక్తిగత లోన్లు, పిల్లల చదువుల కోసం తీసుకున్న రుణాలు, పిల్లల పెళ్లిళ్ల కోసం చేసిన అప్పులు చెల్లించలేక, వారి ఒత్తిళ్లు భరించలేక కొంత మంది ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపోతున్నారు. మరి కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని బత్తుల సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధాప్యంలో ఉన్నవారికి ఎన్నో రకాల జబ్బులు వస్తున్నాయి. వాటి నుండి విముక్తి పొందడానికి మందులకైనా ఆపరేషన్ లకైన జిపిఎఫ్ డబ్బులో నుండి చెల్లిస్తేనే కదా వారు విముక్తి పొందేది. జీవితకాలం శ్రమపడి కూడా పెట్టుకున్న సొమ్మును ఆపదకు, అవసరానికి ఇవ్వరు . రావలసిన సొమ్ము నాకు నా పిల్లలకు ఉపయోగపడలేదని, మనోవేదనతో చనిపోయిన తర్వాత ఎవరికి ఇస్తారు, సీఎం ఆత్మ పరిశీలన చేసుకోండని అన్నారు. ప్రపంచ చరిత్రలో తెలంగాణ అమరవీరుల ఆత్మబలి దానాలు, ఉద్యమకారుల త్యాగాలు మరువలేనివి. రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడుస్తున్న ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబాలను నిర్లక్ష్యం చేస్తూ, కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా అసలు వారి త్యాగాలను గుర్తించకపోవడాన్ని భరించలేక అమరవీరుల ఆత్మలు కూడా ఘోషిస్తున్నాయి. పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలన ఉద్యమకారుల ఆశలను వమ్ము చేసింది. కాంగ్రెస్ పార్టీ అమరవీరుల కుటుంబాలను, ఉద్యమకారులను ఆదుకుంటామని హామీలు గుప్పించింది, దీన్ని నమ్మిన ఉద్యమకారులు మూకుమ్మడిగా ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలాగా కృషి చేశారు. కానీ రెండేళ్లు గడుస్తున్నప్పటికీ ఉద్యమకారుల ఊసే ఎత్తకుండా, వారి సామ్రాజ్యాలను విస్తృత పరుచుకుంటున్నారు. దీనిలో భాగంగానే వారి ఆర్థిక స్వలాభాల కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో, మూసి సుందరి కరణ పేరుతో, రీజనల్ రింగ్ రోడ్డు పేరుతో, అందాల పోటీల పేరుతో లక్షల కోట్ల రూపాయల అప్పులు తెచ్చి, ప్రజాధనాన్ని ఆగం చేస్తున్నారని ఆరోపించారు. ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు పట్టించుకుని, భగభగ మండుతున్న మంటలో మాడి రాష్ట్రాన్ని సాధించిన వారికి కానీ, 30 - 40 సంవత్సరాలపాటు ప్రభుత్వానికి, సమాజానికి సేవలు అందించి, పదవీ విరమణ చేసిన పెన్షన్దారులకు వారు దాచుకున్న సొమ్మును, పెన్షన్ను ఇవ్వడానికి రాష్ట్ర బడ్జెట్లో నుండి కొంతైనా కేటాయించలేరా అని ప్రశ్నించారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఇటు తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరిగేంతవరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉంటామని సోమయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు పాలకుర్తి కృష్ణ , అంబాల రామారావు, తునికి పాటి చారి, కుక్క సత్యం, జంపాని అంజయ్య, బోలికొండ పాపయ్య, చాగంటి ప్రసాద్, అంగిడి బిక్షం, షేక్ ఫక్రుద్దీన్, కాలింగ్ గురవయ్య, భువనగిరి నరసింహారావు, కుర్రి ముత్తయ్య, ఉల్లోజు వెంకన్న, రాయగూడెం వెంకటేశ్వర్లు, నేలపట్ల వీరబాబు, టి గోవిందు, రామ్మూర్తి, మంగీలాల్, జయమ్మ, రాజేష్ నాయక్, వడ్డే బోయిన వెంకటేశ్వర్లు, కొత్త వెంకటరెడ్డి, ఉల్లంగి పద్మ, శ్రీలక్ష్మి, బత్తుల సుమతి తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి లో వేగంగా సెంట్రల్ లైటింగ్ పనులు..

**- మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో పనులు ప్రారంభం..**

పాలేరు, సెప్టెంబర్ 12 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి పట్టణ ప్రజల కల నెరవేరింది.గత కొంతకాలంగా సెంట్రల్ లైటింగ్ కోసం ఎదురు చూస్తున్న వారి కళ్ళలో రెవిన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆనందం నింపారు.ఇటీవల కూసుమంచి లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవింద రావు మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి ఆయన దృష్టికి సెంట్రల్ లైటింగ్ విషయం తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి వెంటనే పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు పనులు ప్రారంభించారు. సెంట్రల్ లైటింగ్ పనులను మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు పరిశీలించారు. అతి కొద్ది రోజులలోనే



సెంట్రల్ లైటింగ్ తో నేలకొండపల్లి పట్టణం వెలుగులు విరజిమ్మతుందని తెలుసుకొని స్థానిక ప్రజలు, రాజకీయ ప్రముఖులు, ప్రజలు తదితరులు ఆనందం వ్యక్తపరిచారు.

# రైతులకు అవసరమైన యూరియా సకాలంలో అందించాలి...

**- పంట సాగు చేసిన రైతులకు ప్రభుత్వ రికార్డుల తో సంబంధం లేకుండా యూరియా సరఫరా చేయాలి.**

**- సాగు భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలి.**

**- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కామేపల్లి మండల కేంద్రంలో రైతులు ప్రదర్శన - ధర్నా.**

**- కేంద్ర ప్రభుత్వం రైతులకు యూరియా అందించకుండా, గిట్టుబాటు ధర లేకుండా కుట్ర.**

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ.**

పాలేరు, సెప్టెంబర్ 12 ( నిజం చెపుతాం న్యూస్ )సాగు భూములు ఉన్న రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలి అని, యూరియా సకాలంలో అందించాలి అని,పాస్ పుస్తకాలు లేని రైతులకు కుడా యూరియా సరఫరా చేయాలని, పత్తి దిగుమతి సుంకం కొనసాగించాలి అని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం కామేపల్లి మండల కేంద్రంలో రైతులు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం మరియు వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ కామేపల్లి మండలం లో 100 సంవత్సరాల నుంచి మూడు, నాలుగు తరాల నుంచి సాగు చేస్తున్న భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు అని మండలం లో పోరంబోకు భూములు, ప్రభుత్వం అసైన్డ్ చేసిన భూములు సాగు దారులకు పట్టాదారు పాస్ పుస్తకాలు భూ భారతి చట్టం లో భాగంగా మంజూరు చేయాలని కోరారు. నిషేధిత జాబితాలో ఉన్న భూములను పరిశీలించి జాబితా నుంచి తొలగించాలని, సాదాబై నామ్ ప్రకారం ప్రస్తుత సాగుదారులకు పద్దదారుపాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరారు కేంద్ర ప్రభుత్వం విదేశాల నుంచి యూరియా సకాలంలో దిగుమతి చేసుకోకపోవడం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ తో పాటు వర్షాలు ఉన్న పరిశ్రమను ఉత్పత్తి నిలిపివేయడంతో యూరియా కొరత ఏర్పడిందని రైతులకు అవసరమైన యూరియా సకాలంలో అందించాలని కోరారు. అనేక ప్రాంతాల్లో పట్టాదారు పాస్ పుస్తకాలు లేవనే పేరుతో రైతులకు యూరియా సరఫరా చేయటం లేదని ప్రభుత్వ రికార్డులలో నమోదు కాని రైతులకు ఆధార్ కార్డు ఆధారంగా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో పత్తి దిగుబడులు వచ్చి మార్కెట్లో విక్రయించే సమయంలో విదేశీ పత్తి దిగుమతి పై ఉన్న 11% సుంకం ఎత్తివేసి అమెరికా నుంచి 40 లక్షల వేళ పత్తి దిగుమతి చేయటం వలన బహిరంగ మార్కెట్లో పత్తి ధరలు పడిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఉందని విదేశీ దిగుమతి సుంకం పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు.





డిప్యూటీ తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, జిల్లా సినీయర్ నాయకులు ఇంజం నాగభూషణం, సిఐటియు జిల్లా నాయకులు బాదావత్ శ్రీనివాసరావు, కామేపల్లి మండల రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు రాయల సత్యనారాయణ, సకినాల శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు అంజయ్య, కొల్లిపాక రామకృష్ణ, వీరభద్రం, ఉసేన్, అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.